ప్రజాశక్తి

శనివారం 1 జులై 2023

8న ముఖ్యమంత్రి రాక..?

కళ్యాణదుర్గంలో పంటలబీమా పంపిణీ ప్రారంభం

అనంతపురం ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈనెల 8వ తేదీన అనంతపురం జిల్లాకు రానున్నట్టు సమాచారం. ఆ రోజు పంటలబీమాకు సంబంధించి బటన్ నొక్కి ప్రారంభించనున్నారు. పంటలబీమాను గురువారం నాడు ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో అనంతపురం జిల్లాకు రూ.2.11 కోట్లు బీమారానుంది. దీనిపై విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. పంటలబీమా నామమాత్రంగానే వచ్చిందని పెదవి విరుస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయన అనంతపురం జిల్లా పర్యటన ఖరారైంది. జులై 8వ తేదీన వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జన్మదినం రోజున అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గంలో పంటలబీమాను రైతుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు చేసేందుకు అధికార యంత్రాంగం సమాయత్తం అవుతోంది.

నేతలకు దిశా నిర్ధేశం

◆ భవిష్యత్తుపై వైసిపి కసరత్తు ◆ ఉమ్మడి జిల్లా నేతలతో ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి సమావేశం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అధికార పార్టీ నేతలకు పార్టీ ఇన్‌ఛార్జిగానున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దిశానిర్ధేశం చేశారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నేతలతోపాటు, శ్రేణులను సన్నద్ధం చేసేందుకు కసరత్తును ప్రారంభించారు. అనంతపురం, సత్యసాయి జిల్లాలకు సంబంధించిన ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో శుక్రవారం నాడు తిరుపతిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్టీ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నప్పటి నుంచి వరుసగా సమీక్షలు నిర్వహిస్తూ వస్తున్నారు. గత నెలలో అనంతపురం నగరంలోనే నాలుగు రోజులు మకాం వేసి రోజుకు రెండు నియోజకవర్గాల చొప్పున సమీక్షలు జరిపారు. ఇందులో ముఖ్య నేతలందరితో విడివిడిగా చర్చించి అభిప్రాయాలు సేకరించారు. ఇందులో ఎమ్మెల్యేలపై పెద్దఎత్తునే వ్యతిరేకత వ్యక్తమైంది. దీన్ని బట్టి నేతల పనితీరుపైనా ఒక అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది. ఆ తరువాత తాజాగా మరోమారు జిల్లా ముఖ్య నేతలను తిరుపతికి పిలిచి మరీ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయడం చర్చనీయాంశం అవుతోంది. అధికార వైసిపిలోనూ కొంత మంది ఎమ్మెల్యేల పనితీరు అధ్వాన్నంగానే ఉంటోంది. ఈ విషయం ప్రభుత్వ నిఘా ద్వారానూ, పికె బృందాలు ఎప్పటికప్పుడు అధిష్టానానికి సమాచారం చేరవేస్తున్నాయి. ఇందులో మరీ అధ్వాన్నంగానున్న నేతలను వచ్చే ఎన్నికల్లో మారుస్తారన్న ప్రచారం సాగుతోంది. ఇక ఎన్నికలకు కొన్ని నెలలు మాత్రమే గడువుండటంతో ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసే పనిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేపట్టారు. నేతలకు, కార్యకర్తలకు ఎక్కడెక్కడ గ్యాప్ ఉందన్నది గుర్తించి వాటిని సరిచేసే చర్యలూ చేపట్టియున్నారు. మరికొన్ని చోట్ల ఇప్పటికే మార్పులుంటాయన్న సంకేతాలను ఆయన నాయకులకు ఇచ్చారు. ఏ స్థానాల్లో ఎటువంటి మార్పులుండనున్నాయన్న చర్చలు సైతం పార్టీ వర్గాల్లో సాగుతున్నాయి. ఆ స్థానంలో ఎవరొస్తారన్న అంచనాలు సైతం వేసుకుంటున్నారు. వీటి నడుమ అధికారపార్టీలో అప్పుడే రాజకీయ వేడి రాజుకుంటోంది. ప్రతిపక్ష టిడిపి కూడా అధికార పార్టీపై విమర్శల దాడిని పెంచింది. భవిష్యత్‌కై బస్సు యాత్ర పేరుతో జిల్లాలో తిరుగుతూ అధికార పార్టీ వైఫల్యాలను ఎత్తిచూపే ప్రయత్నాన్ని ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలో ప్రతిపక్షానికి ధీటుగా వైసిపి శ్రేణులను కదిలించాలని పెద్దిరెడ్డి తిరుపతి సమావేశంలో దిశానిర్ధేశం చేసినట్టు సమాచారం. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఇప్పటికే ప్రభుత్వపరంగానూ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆ పేరుతోనూ ప్రజల వద్దకెళ్లడమే కాకుండా పార్టీ ఈ నాలుగేళ్లలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి మద్దతు కూడగట్టే ప్రయత్నాలు చేయాలని దిశానిర్ధేశం చేసినట్టు తెలుస్తోంది. అదే సమయంలో అసంతృప్తితోనున్న ద్వితీయ శ్రేణి నాయకులను సమన్వయం చేసుకుని ముందుకెళ్లకపోతే నష్టం జరుగుతుందని హితవు చెప్పినట్టు సమాచారం. మొత్తంగా అధికార వైసిపిలో ఎన్నికల హడావుడి మొదలవుతోంది. పార్టీ శ్రేణులను అన్ని విధాలుగా సన్నద్ధం చేసే పనిని ఇంఛార్జీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేపట్టారు.

విహారయాత్ర.. విషాదాంతం..

బిటి ప్రాజెక్ట్ స్పిల్ వేలో మునిగి ఇద్దరు మృతి

మృతిచెందిన (ఇన్‌సెట్‌లో) మహమ్మద్(ఫైల్)

ప్రజాశక్తి-రాయదుర్గం

బక్రీద్ పండుగ నేపథ్యంలో విహారయాత్రకు వెళ్లిన ఇద్దరు యువకులు సరదాగా నీటిలోకి దిగి మృత్యువాత పడిన సంఘటన శుక్రవారం గుమ్మఘట్ట మండల పరిధిలోని భైరవానితిప్ప(బిటి) ప్రాజెక్టు వద్ద చోటుచేసుకుంది.

గుమ్మఘట్ట మండల పరిధిలోని భైరవానితిప్ప(బిటి) ప్రాజెక్టు రిజర్వాయర్ స్పిల్ వేలో పడి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. బక్రీద్ పండుగ అనంతరం బాసి ఈద్ విందు భోజనం కోసం రాయదుర్గం పట్టణంతో పాటు బళ్లారికి చెందిన ఆరుగురు యువకులు బిటి ప్రాజెక్టు వద్దకు వెళ్లారు. విందు భోజనం అనంతరం రిజర్వాయర్ కింద ఉన్న స్పిల్‌వే గుంతలోకి దిగగా ఇద్దరు నీట మునిగారు. దీంతో తోటి వ్యక్తులు సమాచారం ఇవ్వడంతో గుమ్మఘట్ట పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని స్పిల్ వే నీటిలో గాలించి మృతదేహాలను బయటకు తీశారు. మృతులను రాయదుర్గం పట్టణంలోని వట్లకుంట ప్రాంతానికి చెందిన మహమ్మద్(25), బళ్లారి నగరానికి చెందిన ముస్తాక్(23)గా గుర్తించారు. మహమ్మద్ రెడీమేడ్ గార్మెంట్ పరిశ్రమలో కుట్టుపని చేస్తుండగా, బళ్లారికి చెందిన ముస్తాక్ పిండి మర పరిశ్రమను నడిపేవాడు. మృతిచెందిన యువకుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గుమ్మఘట్ట పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి

అనంతపురం డిటిసి వీర్రాజు

డ్రైవింగ్ టెస్ట్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న డిటిసి వీర్రాజు

ప్రజాశక్తి-తాడిపత్రి

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని అనంతపురం ఉప రవాణా శాఖ అధికారి వీర్రాజు తెలిపారు. తాడిపత్రిలోని ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. తర్వాత డ్రైవింగ్ లైసెన్సు టెస్ట్‌ను పరిశీలించి డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ లో పాల్గొన్న వారికి ట్రాక్ సరిగా లేకపోవడంతో సరిచేయాలని తాడిపత్రి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లకు సూచించారు. అనంతరం మార్కెట్ యాడ్‌లో ఉన్న పర్ఫెక్ట్ హెవీ డ్రైవింగ్ స్కూల్‌ను తనిఖీ చేసి శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులకు బోధిస్తున్న అంశాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాలు లైఫ్ టాకీస్ చెల్లించడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం సముకుతుందన్నారు. జిల్లాలో సుమారు 730 విద్యాసంస్థల వాహనాలు ఉండగా సుమారు 660 వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఇచ్చినట్లు తెలిపారు. మిగిలిన 70 వాహనాలకు రోడ్డుపై తిప్పకూడదని ఆయా యాజమాన్యాలకు సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల ద్వారా జరిగే ప్రాణనష్టాలను నివారించేందుకు జిల్లా సేఫ్ అథారిటీ ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తామన్నారు. రవాణా శాఖ అధికారులకు ట్రాన్స్‌పోర్ట్ వాహనాల యజమానులు తమ వాహనాలకు బాడుగలు లేక నిలుపుదల చేసినప్పుడు ముందుగా రవాణా శాఖ అధికారులకు సమాచారం ఇస్తే నిలుపుదల చేసే కాలానికి టాక్స్ మినహాయింపు ఇచ్చేలా చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి ఎంబీఐలు శ్రీనివాసులు, రాజగోపాల్, డ్రైవింగ్ స్కూల్ యజమాని రవి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం చేరే వరకు అలసత్వం వద్దు..: ఎస్పీ

విద్యార్థినికి పురస్కారం అందజేస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

విద్యార్థులు లక్ష్యం చేరేవరకు అలసత్వాన్ని విడనాడాలని ఎస్పీ కె.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. డీజీపీ కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి ఉత్తర్వుల మేరకు పోలీసు పిల్లల చదువులను ప్రోత్సహించే విధంగా శుక్రవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో టెన్త్, ఇంటర్, ఎంటెక్, ఎంబీఏల్లో మంచి మార్కులు సాధించిన పోలీసు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు పిల్లల ప్రతిభను గుర్తించడంతోపాటు పోలీసు కుటుంబాలను గౌరవించాలనే ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నామన్నారు. పోలీసు పిల్లలు 2022-23 సంవత్సరంలో మంచి మార్కులు సాధించి పురస్కారాలు అందుకోవడం ప్రశంసనీయమన్నారు. పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించడానికి తల్లిదండ్రులు నిరంతరం కష్టపడుతున్నారన్నారు. పిల్లలు కూడా వారి కష్టాన్ని గుర్తెరిగి అభివృద్ధికి బాటలు వేసుకోవాలని సూచించారు. ఎంత ఉన్నత హోదాలు, స్థాయికి వెళ్లినా, ఖండాలు దాటినా తల్లిదండ్రులను శేష జీవితంలో బాగా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, ఎ.హనుమంతు, సీఐలు జాకీర్‌హుస్సేన్, ఇందిర, విశ్వనాథ్‌చౌదరి, లక్ష్మణ్, అస్రార్‌బాషా, డీపీఓ అధికారి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

సజావుగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశం సజావుగా సాగింది. కమిషనర్ వెంకటేశులు అధ్యక్షతన ఛైర్‌పర్సన్ రాజ్‌కుమార్, వైస్ ఛైర్‌పర్సన్ జయంఫణి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముందుగా మున్సిపాలిటీ పరిధిలో చేపట్టనున్న పనులపై సభ్యులు చర్చించారు. అనంతరం ఇదివరలో చేపట్టిన పనులు, ప్రస్తుతం చేపట్టాల్సిన పనుల వివరాలను అధికారులు చదవి వినిపించారు. సుమారు రూ. 50 లక్షల పనులకు సభ్యులు ఆమోదం తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్లు లక్ష్మన్న, భాగ్యలక్ష్మి, అర్చన, రాజేశ్వరి, గౌతమి, కోఆప్షన్ సభ్యులు అఫ్జల్, డిఇఇ సురేష్, టిపిఒ అలివేలమ్మ, అకౌంటెంట్ అక్కులప్ప, ఆర్ఐ సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హరి, జూనియర్ అసిస్టెంట్ ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించకుంటే..

మిలిటెంట్ ఉద్యమాలు

◆ దగా ప్రభుత్వాలపై అప్రమత్తం కావాలి
◆ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును సమిష్టిగా అడ్డుకుందాం
◆ పవర్ ఆఫీస్ ఎదుట ధర్నాలో వామపక్షాల పిలుపు

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ఎస్ఈ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న వామపక్ష పార్టీల నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలను తక్షణమే ఉప సంహరించుకోకపోతే మిలిటెంట్ ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని వామపక్ష పార్టీల నేతలు హెచ్చరించారు. విద్యుత్ సంస్కరణలు ఉప సంహరించాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, సిపిఐ నగర కార్యదర్శులు వి.రామిరెడ్డి, ఎన్.శ్రీరాములు అధ్యక్షతన శుక్రవారం అనంతపురం పాతూరు పవర్ ఆఫీస్ కార్యాలయం ఆవరణలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు జి.ఓబులు, జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మాట్లాడుతూ 'ప్రజలపై ధరాభారం పెరిగింది.. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.. ఈనేపథ్యంలో సామాన్య, పేద, మధ్యతరగతి కుటుంబాలను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు ఆదుకోకపోతే విద్యుత్ ఛార్జీలు పెంచి మరింత కష్టాల్లో నెట్టివేశాయి' అంటూ మండిపడ్డారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అదానీ వంటి బడా పెట్టుబడిదారులకు దేశ సంపదను దోచిపెట్టడంతో భాగంగా విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ఇప్పటికే జాతీయ సంస్థలను ప్రయివేటీకరించి దోచిపెడుతోంది చాలక అన్నివర్గాలు వినియోగించే విద్యుత్ రంగంలోనూ భారాలు మోపేలా సంస్కరణలు తీసుకొచ్చారని మండిపడ్డారు. కేంద్రం చెప్పిన దాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ తూచా తప్పకుండా అమలు చేస్తూ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని ధ్వజమెత్తారు. ఒకవైపు సంక్షేమ పథకాలు ఇస్తూ మరోపక్క ధరలు పెంచి ముక్కుపిండి వసూలు చేసుకునే కొత్త పరిపాలన జగన్ తీసుకొచ్చారని విమర్శించారు. పేరుకే సంక్షేమం అని ప్రజలు మాత్రం సంక్షోభంలో పడుతున్నారని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ మాట్లాడుతూ కేంద్రం పెట్టిన షరతులు అమలు చేస్తేనే అప్పులు ఇచ్చే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి ఏర్పడిందన్నారు. రూ.7 వేల కోట్లు ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం అంగీకరించి, విద్యుత్ సంస్కరణలు అమలు చేయాలని షరతులు విధించిందన్నారు. అప్పుల కోసం ప్రజలను కష్టాల్లో నెట్టివేయడం సరికాదన్నారు. అప్పులు చేసుకో, కోట్లు గడించుకో కానీ, ప్రజలను ఇబ్బందులు పెడతామంటే మాత్రం ఎర్రజెండాలు ఊరుకునేది లేదన్నారు. 151 మంది ఎమ్మెల్యేలు, 23 మంది ఎంపీలు మదపుటేనుగుల్లా వ్యవహరిస్తామంటే, గడ్డిపూసతో మదపుటేనుగును బందించే శక్తి ప్రజలకు ఉందన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. విద్యుత్ భారాల ఉపసంహరణ కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయన్నారు. వీటితో ప్రభుత్వాలు దిగి వచ్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ప్రజలతో కలిసి మిలిటెంట్ ఉద్యమాలకు శ్రీకారం చుట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. ఆ లోపు విద్యుత్ ఛార్జీలు, సంస్కరణలు ఉప సంహరించుకోవాలని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారం కోసం ముద్దులు పెట్టి, అధికారం చేపట్టాక ప్రజల వీపున పిడిగుద్దులు గుద్దుతున్నారని చెప్పారు. స్మార్ట్ మీటర్ల బిగించి ప్రజల మెడకు ఉరితాళ్లు బిగిస్తున్నారని, ఇవే తాళ్లు వైసిపికి భవిష్యత్తులో ఉరితాళ్లు కాబోతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శులు రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు, జిల్లా నాయకులు ప్రకాష్, వెంకటనారాయణ, వలి, మసూద్, బాబు, రామాంజినేయులు, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, ఎస్‌యుసిఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర, సిపిఐఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు చంద్రశేఖర్, ఎస్‌యుసిఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర, సిపిఐ జిల్లా నాయకులు లింగమయ్య, రమణయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలక్రిష్ణ, నరసింహారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు ప్రజల ఆమోదం తప్పనిసరి

సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

తాడిపత్రి మండలంలోని బోగసముద్రం వద్ద ఉన్న సుగ్న స్పాంజ్ అండ్ పవర్ లిమిటెడ్ కంపెనీ విస్తరణ నిలుపుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. గురువారం నిర్వహించిన ప్రజాభిప్రాయ గ్రామ సభలో పరిశ్రమ విస్తరణకు ప్రజలు అభ్యంతరాలు వ్యక్తం చేశారని తెలిపారు. ప్రజా అభిప్రాయాలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల వల్ల రైతులు, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. పంట పొలాలు దుమ్ముతో కప్పబడడం, తాగునీరు కలుషితం కావడం, పొగ పెరిగి ఆరోగ్యం దెబ్బతినడం లాంటి సమస్యలను అధికారులకు వివరించారన్నారు. పరిశ్రమల ఏర్పాటు కోసం అభిప్రాయాలు సేకరించడం కోసం అధికారులు గ్రామాల్లో సభలు జరుపుతున్నారే కానీ, పరిశ్రమలు ఉన్న చోట ప్రభుత్వ నిబంధనలు ఎలా అమలు అవుతున్నాయో పరిశీలించడం లేదన్నారు. చాలా గ్రామాల్లో కంకర మిషన్‌లు, హీరేహాల్ లాంటి చోట ఐరన్ స్పాంజ్ మిల్లుల వల్ల ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీటిపై ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు తగిన దృష్టి పెట్టడం లేదన్నారు. పుట్లూరు, యల్లనూరు మండలాల్లో పెద్ద ఎత్తున భూగర్భ ఖనిజ నిక్షేపాల పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. ఎరియల్ సర్వేలు చేస్తున్నారని, ఈ సర్వేల గురించి స్థానిక గ్రామ వాసులకు ఎలాంటి సమాచారం లేదన్నారు. ఎవరు సర్వే చేస్తున్నారో, ఎందుకు చేస్తున్నారో తెలియకపోవడంతో ప్రజల్లో ఆందోళనలు ఉన్నాయని తెలిపారు. గుంతకల్లు మండలాల్లో గ్రామ సభలు జరపకుండానే అదానీ సోలార్ ఎనర్జీ కోసం భూసేకరణ జరుగుతోందన్నారు. ఇలాంటి వాటిపై గ్రామ సభలు జరిపి ప్రజలకు వివరించి వారి అభిప్రాయాలను తీసుకుని నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు.

జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి..

టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు



ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసపూరిత పథకాలతో మభ్యపెట్టి పరిపాలన చేస్తున్న సిఎం జగన్ ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు దగ్గరపడ్డాయని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో డొంకతిరుగుడు సమాధానం చెప్పడం చూస్తుంటే ఎంతటి మోసపూరిత నాయకులు అర్థమౌతోందన్నారు. నవరత్నాలు పేరుతో 9 హామీలు ఇచ్చాం.. అవే అమలు చేస్తున్నామని చెబుతున్నారని తెలిపారు. నవరత్నాల పథకంలో పేదలందరికి ఇల్లు అంటూ, సంవత్సరానికి 5 లక్షల ఇళ్లు కట్టిస్తామని, 5 ఏళ్లలో 25 లక్షల నిరుపేదలకు శాశ్వత ఆవాసం కల్పిస్తామని ఇచ్చిన హామీని ఇంత వరకు ఎందుకు నిలబెట్టుకోలేదన్నారు. నాలుగేళ్లలో రాష్ట్రంలో లక్ష ఇల్లులు కూడా పూర్తి కాలేదన్నారు. రైతు భరోసా రైతులందరికి ఇస్తామని హామీ ఇచ్చి 28 లక్షల మందికి ఎగ్గొట్టారని తెలిపారు. రాష్ట్ర వాటాకా రూ.12500 ఇస్తామని రూ.7.500 ఇస్తూ మోసం చేయడం వాస్తవం కాదా అన్నారు. పింఛన్‌లు 65 నుంచి 60 ఏళ్లకు పింఛన్ వయసు కుదిస్తున్నట్లు చెప్పి 20 లక్షల పింఛన్లు ఇవ్వాల్సి ఉండగా 8 లక్షల పింఛన్లు ఇచ్చి 12 లక్షల పింఛన్లను ఎగ్గొట్టారని తెలిపారు. ఆసరా, చేయూత పథకం కింద 30 లక్షల మంది అనర్హులను చేశారన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వానికి అన్నీ డొల్ల పథకాలన్నారు. మద్య నిషేధం అన్నావు... ఏరులై మద్యాన్ని పారించడం నిషేధమా.. అని ప్రశ్నించారు. ఇసుక విక్రయించి వేల కోట్లు సంపాదిస్తున్నారని విమర్శించారు. వైఎస్ఆర్ జలయజ్ఞంలో ఎన్ని వేల కోట్లు ఖర్చు చేశావో చెప్పాలన్నారు. రూ.32 వేల కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉంటే రూ.300 కోట్లు కూడా ఖర్చు చేయకపోతే రాయలసీమ ద్రోహి జగన్ కాదా.. అని నిలదీశారు. రాయలసీమలో సాగునీటి అవసరాలు కల్పించకుండా ఈ ప్రాంతాన్ని ఎలా అభివృద్ధి చేస్తావని ప్రశ్నించారు. 95 శాతం హామీలు అమలు చేశామని గ్లోబెల్స్ ప్రచారం చేయడం దుర్మార్గంగా ఉందన్నారు. అడుగుగడుగునా అన్యాయం చేశారన్నారు. హంద్రీనీవా సమాంతర కాలువ తవ్వుతాని చెప్పావు. సాగునీటి ప్రాజెక్టులు మరుగున పడేశాడన్నారు. ఎప్పుడు ఎన్నికలొచ్చినా జగన్‌ను చిత్తుచిత్తుగా ఓడించడానికి ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. టిడిపి అధినేత రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మినీ మ్యానిఫెస్టోని ప్రకటించారని బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయడానికి టిడిపి సిద్ధమౌతోందన్నారు.

కూరగాయల ధరలకు రెక్కలు

బొమ్మనహాల్ : ఉన్నఫళంగా కూరగాయల ధరలు వీపరీతంగా పెరగడంలో సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం కూరగాయల మార్కెట్ నిర్వహిస్తారు. ఈ క్రమంలోనే శుక్రవారం నిర్వహించిన మార్కెట్‌లో అత్యధికంగా కిలో టమోటా ధర రూ. 200 లకు చేరిందని వినియోగదారులు వాపోయారు. అలాగే పచ్చిమిరప రూ. 120, వంకాయలు రూ. 50, బెండ రూ. 40, ముల్లంగి రూ. 30, ఉర్లగడ్డ రూ. 40, బీరకాయ రూ. 40, చౌడేకాయలు రూ. 40లతో విక్రయించారు. కూరగాయల ధరలు పెరగడంతో ఏమీ కొనేట్టులేదు.. ఏమీ తినేట్టు లేదని కొనుగోలుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేడు మూడు వార్డుల్లో 'జగనన్న సురక్ష'

రాయదుర్గం : జులై 1వ తేదీ(నేడు) పట్టణంలోని 3 సచివాలయాల్లో 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వి.దివాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2, 3, 11వ వార్డు సచివాలయాల్లో వివిధ రకాల సేవలను ప్రజలకు ఉచితంగా అందిస్తారన్నారు. పట్టణంలోని పాత మీసేవా కేంద్రంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోరాలు శిల్ప ఆధ్వర్యంలో నిర్వహిస్తారన్నారు. పురపాలక సంఘం ఉపాధ్యక్షులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొనాలని కోరారు.

తాగునీటి ఎద్దడిపై సమీక్ష

రాయదుర్గం : పట్టణంలో నెలకొన్న తాగునీటి ఎద్దడిపై శుక్రవారం పురపాలక సంఘం అధ్యక్షురాలు పోరాలు శిల్ప తన ఛాంబర్‌లో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రెండు వార్డుల్లో నీటి ఎద్దడి నెలకొన్న మాట వాస్తవమని, అయితే మూడు రోజుల క్రితమే ఆ వార్డుల్లో తాగునీటి సరఫరాను పునరుద్ధరించా మన్నారు. కొన్ని కొళాయిలు ఎత్తు ప్రాంతంలో ఉండటం వల్ల వారికి తాగునీరు సక్రమంగా అందడం లేదన్నారు. సమస్య పరిష్కారానికి, తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తిరిగి పట్టణం లో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఛైర్‌పర్సన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, ఫిట్టర్లు, వార్డు సభ్యులు శారద, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు : మున్సిపల్ కమిషనర్

పట్టణంలో తలెత్తిన నీటి ఎద్దడి నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ కారణాల వల్ల పట్టణంలో కొన్ని రోజులుగా తాగునీటి సమస్య నెలకొనగా ట్యాంకర్లతో సరఫరా చేయించామని తెలిపారు. పట్టణంలో మెరుగైన తాగునీటి సరఫరా కోసం మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నట్లు తెలిపారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాల్సిందే..

బుక్కరాయసముద్రంలో విద్యుత్ శాఖ ఎఇకి వినతిపత్రం సమర్పిస్తున్న వామపక్ష నాయకులు

వామపక్షాల ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్ల వద్ద ధర్నాలు

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు విద్యుత్ కోతలు, మరోవైపు పెంచిన విద్యుత్ ఛార్జీలతో ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. ఈనెల విద్యుత్ బిల్లులు చూడగానే ప్రజలకు షాక్ కొట్టిందని ఎద్దేవా చేశారు. విద్యుత్ రంగాన్ని ప్రయివేట్, కార్పొరేట్లకు అప్పగించిన ఫలితమే విద్యుత్ ఛార్జీల పెంపునకు కారణమన్నారు. దీనికితోడు వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించి ఉచిత విద్యుత్‌కు ఎసరు పెడుతున్నారన్నారు. 200 యూనిట్లలోపు వాడే వారందరికీ ఉచిత విద్యుత్ ఇస్తానని మాట చెప్పిన జగన్ మోసం చేశాడన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్‌ను నీరుగారుస్తున్నారన్నారు. స్మార్ట్ మీటర్లు వినియోగదారులకు ఉరితాళు అవుతాయన్నారు. ఈనేపథ్యంలో మరో విద్యుత్ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. అనంతరం విద్యుత్ శాఖ ఎఇ ప్రతాప్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆర్.కుళ్లాయప్ప, నాయకులు డి.శ్రీనివాసులు, రైతుసంఘం నాయకులు రామకృష్ణ, సంజీవరెడ్డి, నాగేంద్ర, సిపిఐ నాయకులు పి.నారాయణస్వామి, టి.నారాయణస్వామి, మర్రిస్వామి, వెంకట్, రాము, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్తు ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక ఆలూరు రోడ్డులోని విద్యుత్తు శాఖ ఎడిఇ కార్యాలయం ఎదుట వామపక్ష నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ డివిజన్ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ విద్యుత్ ప్రయివేటీకరణ చేస్తూ అదానీ, అంబానీ లాంటి బడా కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం పని చేస్తోందన్నారు. విద్యుత్తు ఛార్జీలను తగ్గించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు డి.శ్రీనివాసులు, పట్టణ కార్యవర్గ సభ్యులు దాసరి శ్రీనివాసులు, మారుతీప్రసాద్, సాకే నాగరాజు, కసాపురం రమేష్, జగ్గలి రమేష్, రంగమ్మ, సిపిఐ నాయకులు రామురాయల్, రామాంజనేయులు, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకులు ఆశాబీ, జిలాన్, దేవేంద్ర, హనుమంతు, గోపీ, మూడు పార్టీల ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పుట్లూరు : పెంచిన విద్యుత్ ఛార్జీల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని కడవకల్లు సబ్‌స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ వర్షాలు రాక వేసవిలో ప్రజలు, రైతులు మాడిపోయారన్నారు. అయితే ఈనెల వచ్చిన విద్యుత్ బిల్లు చూడగానే షాక్‌కు గురయ్యారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా విద్యుత్ ఛార్జీలను మోపుతూ పేదల నడ్డి విరుస్తోందన్నారు. వెంటనే పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్.సూరి, సహాయ కార్యదర్శి జి.వెంకటచౌదరి, మండల నాయకులు నాగభూషణం, టి.పెద్దయ్య, భాస్కర్‌రెడ్డి, రఘువీరా, నవీన్, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గంగాధర, రామాంజి, సిపిఎం మండల అధ్యక్షుడు కుళ్లాయప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగాపురం పుల్లప్ప, మండల అధ్యక్షుడు రమణ, రాజు, నాగరాజు, సుధాకర్, పెద్దాయప్ప, రైతుసంఘం మండల కార్యదర్శి మారుతి, రమేష్, బొట్టు నల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉరవకొండలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు వామపక్షాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి, కేశవరెడ్డి మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలన్నారు. ట్రూ అప్ పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచడం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం వేశారన్నారు. అనంతరం విద్యుత్ ఎఇకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జ్ఞానమూర్తి, సీనప్ప, సీపీఐ తాలూకా కార్యదర్శి జే.కార్యదర్శి మల్లికార్జున, ఉరవకొండ కార్యదర్శి తలారి మల్లికార్జున, వజ్రకరూరు కార్యదర్శి సుల్తాన్, సిపిఐ నాయకులు మల్లికార్జునగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లులో ఆందోళన చేస్తున్న వామపక్షాల నాయకులు

యాడికి : పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ట్రాన్స్ కో కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు బషీర్, మోహన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఏ రెండు, మూడు సంవత్సరాలకు కరెంటు ఛార్జీలు పెంచేవారన్నారు. అయితే మోడీ ఆదేశాలకు తలొగ్గి జగన్ ప్రభుత్వం గ్యాస్‌లాగా కరెంటు ఛార్జీలను నెలనెలా పెంచుకుంటూ పోవడం బాధాకరమన్నారు. వెంటనే పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సజీవ, రాఘవ, హనుమంతురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు పేరిట పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఎం, ఎస్‌ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సిపిఎం నాయకులు మల్లికార్జున, నాగరాజు, ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బంగి శివ, తదితరులు స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ ఇన్‌స్పెక్టర్ విజయభాస్కర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రూ అప్ సర్దుబాటు ఛార్జీలు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని, విద్యుత్ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ నాయకులు వంశీ, సిపిఎం పట్టణ సహాయ కార్యదర్శి జి.మధు, తిమ్మరాజు, శంకర్, రమేష్, కృష్ణ నాయక్, అంజి, మహేష్, నాగరాజు అంజి, ఓబులేసు, మల్లికార్జున, వీరేష్, రంగా, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

గుత్తి : మండలంలోని ఊటకల్లు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనారోగ్య సమస్యలతో బాధపడుతుండేవాడు. ఆ బాధను భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో క్రిమిసంహారక మందులు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం అతన్ని అనంతపురం ఆసుపత్రికి తీసుకెళ్లారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

శింగనమల : మండల పరిధిలోని బండమీదపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళ్తే... బండమీదపల్లికి చెందిన చాకలి ఆదెన్న అనంతపురం వెళ్లేందుకు ద్విచక్ర వాహనంలో రోడ్డు దాటుతుండగా తాడిపత్రి నుంచి అనంతపురం వెళ్తున్న కారు వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడిన ఆదెన్నను 108 ద్వారా స్థానికులు అనంతపురం ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని స్థానికులను విచారించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ చితంబరి తెలిపారు.

విష ఆహారం తిని 20 గొర్రెలు మృతి

గార్లదిన్నె : మండల పరిధిలోని తుమ్మంపేట గ్రామంలో రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికి చెందిన బిల్లే శ్రీరాములకి చెందిన 20 గొర్రెలు శుక్రవారం విష ఆహారం తిని మృతిచెందాయి. వెటర్నరీ డాక్టర్ రమేష్ తెలిపిన వివరాల మేరకు.. దాదాపు 300 గొర్రెలు మేపు కోసం తిమ్మంపేటకు వచ్చాయి. ఇక్కడ తెలియక ఈడుబోయిన ద్రాక్ష తోటలోని విష ఆహారం తిని మృతిచెందినట్లు తెలిపారు. కాపరులు తనకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటానా ఘటనా స్థలానికి చేరుకుని తమ వద్ద ఉన్న మందులను తీసుకొచ్చి వేయగా కొన ఊపిరితో ఉన్న దాదాపు 50 జీవాలను బతికించినట్లు తెలిపారు. మందులతోపాటు సెలైన్లు పెట్టించడంతో ప్రాణనష్టం తగ్గిందన్నారు. చనిపోయిన గొర్రెలకు పకృతి విపత్తి నివారిణి (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట) పథకం ద్వారా బాధిత రైతు బిల్లే శ్రీరాముకు నష్ట పరిహారం అందించేందుకు కృషి చేస్తామన్నారు.

పంటల బీమా మంజూరు

ప్రజాశక్తి-శింగనమల

మండలానికి రూ.5,33,17,004 కోట్ల పంట బీమా మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఖరీఫ్-2022కి సంబంధించి 3,036 మంది రైతులు పంటలు సాగు చేయగా 6,717 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు తెలిపారు. ఇందులో టమోటా, బత్తాయి, పత్తి, తదితర పంటలు దెబ్బతిన్నాయన్నారు. ఈనెల 4వతేదీ వరకూ సోషల్ ఆడిట్ నిమిత్తం ఆయా ఆర్‌బికె కేంద్రాల్లో రైతుల జాబితాను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. రైతులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే జూలై 3వ తేదీ వరకూ ఫిర్యాదులను స్వీకరించనున్నట్లు తెలిపారు. 4వ తేదీ సాయంత్రంలోపు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయనున్నట్లు తెలిపారు.

గార్లదిన్నె: ఖరీఫ్-2022 సంబంధించి పంటల బీమా మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన రైతుల వివరాలను రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించినట్లు తెలిపారు. మండలానికి వేరుశనగ పంటకు రూ.64 లక్షలు, చీనీపంటకు రూ.21.58 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.

ఉరవకొండ : ఖరీఫ్-2022 సంవత్సరానికి సంబంధించి మండలానికి పంటల బీమా మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారి శుభకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంటల వారీగా పత్తి పంటకు 375 మంది రైతులకు రూ.9.23,287 లక్షలు, చీనీ రైతులకు రూ.97,6,750 మంజూరైనట్లు తెలిపారు. అలాగే విడపనకల్ మండలానికి పత్తి రైతులకు రూ.3.33 కోట్లు మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య తెలిపారు.

జెఎన్‌టియు బోధనా సిబ్బంది బదిలీ

అనంతపురం : అనంతపురం జెఎన్‌టియులో పని చేస్తున్న బోధనా సిబ్బందిని బదిలీ చేస్తూ ఉపకులపతి జి.రంగజనార్ధన శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. బోధన, పరిపాలన సౌలభ్యం కోసం పలువురు సిబ్బందిని బదిలీ చేసినట్లు విసి తెలిపారు.

ఓపెన్ డిగ్రీ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఉరవకొండ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నుంచి ఓపెన్ డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉరవకొండ ఓపెన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, పాలిటెక్నిక్, రెండు సంవత్సరాల ఐటిఐ, ఓపెన్ ఇంటర్ పాసైన విద్యార్థులు బిఎ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశానికి జూలై 31వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న అనంతరం ఒరిజినల్ సర్టిఫికెట్లను సంబంధిత అధ్యయన కేంద్రంలో తనిఖీ చేయించుకుని అప్లికేషన్ ఫారాన్ని కళాశాలలో సంబంధిత అధికారులకు ఇవ్వాలన్నారు.

సంచార జాతుల మహిళా సంఘం కార్యాలయం ప్రారంభం

గుంతకల్లు : పట్టణంలోని పొట్టి శ్రీరాములు కూడలిలోని శశిమెడికల్ స్టోర్ పైఅంతస్తులో ఎపి సంచారజాతుల మహిళా సంఘాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఇందిరాగాంధీ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంచార జాతుల మహిళల సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పట్నం రాజేశ్వరి, నందినీ, ఐద్వా మహిళా సంఘం పట్టణ కార్యదర్శి రంగమ్మ, టిడిపి డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ హిమబిందు, మహిళా సంఘం నాయకురాళ్లు రత్న, రిజ్వాన, లక్ష్మి, జానకి, రాధమ్మ, తులసి, సుంకర గోవిందమ్మ, లక్ష్మీదేవి, టిడిపి నాయకులు బందరు ఆనంద్, ప్రతాప్‌నాయుడు, ప్రజాసంఘాల నాయకులు మహేంద్ర, లక్ష్మీనారాయణ, మస్తాన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎంతోనే మైనార్టీల సంక్షేమం : మేయర్

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

ముస్లిములకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం సిఎం జగన్‌తోనే సాధ్యమని మేయర్ మహమ్మద్ వసీం అన్నారు. శుక్రవారం నగరంలోని మరవకొమ్మ కొట్టాలలో ఉన్న మజీద్ ఏ ఖాద్రియా మజీద్‌లో హర్ దిల్ మే వైఎస్ఆర్.. హమ్ సబ్ జగన్ కె సాత్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మేయర్‌తోపాటు వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షులు కాగజ్ ఘర్ రిజ్వాన్‌తో కలిసి మత పెద్దలను కలిశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కృషి చేసిన, చేస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఇందులో భాగంగా విజయవాడ, కడపలో హజ్‌హౌస్ నిర్మాణం, ఖాజీల పదవీకాలం పెంపు, అన్యాక్రాంతమవుతున్న వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇషాక్, నాయకులు షేక్షావలి, బాషా, ఆదినారాయణ, జిలాన్, మస్జిద్ ఇమామ్ అబూబకార్, మసీదు ముతవల్లి హబీబ్, సభ్యులు ఖాదర్‌బాషా, రఫీక్ ఖాన్, షాజహాన్, బాబావలి, తదితరులు పాల్గొన్నారు.

సజావుగా కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-గుత్తి

మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసులు

మున్సిపల్ కార్యాలయంలోని సభా మందిరంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబీ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశం సజావుగా సాగింది. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలో కోతులు, కుక్కల బెడద అధికమైందని ప్రధాన రహదారుల్లో గుంపులు గుంపులుగా ఘర్షణ పడుతున్నాయని, దీంతో ప్రజలపై దాడి చేస్తే ఎలా అని వాటిని అడవుల్లోకి తరలించేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ వరలక్ష్మి, వాల్మీకి శివ, ఫారూక్ కోరారు. అలాగే చికెన్ దుకాణాదారులు వ్యర్థాలను రహదారుల పక్కన వేస్తుండడంతో వాటి నుంచి వచ్చే దుర్వాసన భరించలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్లు ఖాజాఖాన్, వరద, రాణీ సభ దృష్టికి తెచ్చారు. 6వ వార్డులో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కౌన్సిలర్ రాజేశ్వరి కోరారు. తమ వార్డుకు రావాల్సిన తాగునీరు 5వ వార్డుకు మళ్ళించుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు కమిషనర్ జి.శ్రీనివాసులు స్పందిస్తూ కోతులు, కుక్కల బెడదను నివారించేందుకు చర్యలు చేపడతామన్నారు. చికెన్ దుకాణదారులతో సమావేశం ఏర్పాటు చేసి వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మురళీధర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రంగయ్య, టిపిఒ మహబూబ్ జాన్, ఆర్వో వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీటీ సహకారం అభినందనీయం : డిఐజి, ఎస్పీ

ప్రజాశక్తి-అనంతపురంక్రైం

బోర్డు చూపుతున్న డీఐజీ ఆర్‌ఎన్ అమ్మిరెడ్డి, ఎస్పీ కె.శ్రీనివాసరావు, మహిళా సాధికారతా విభాగం డైరెక్టర్ విశాలాఫెర్రర్

రోడ్డు ప్రమాదాల నియంత్రణలో పోలీసు శాఖకు ఆర్డీటీ సంస్థ అందిస్తున్న సహకారం అభినందనీయమని డీఐజీ ఆర్ఎన్ అమ్మిరెడ్డి, ఎస్పీ కె.శ్రీనివాసరావు అన్నారు. జిల్లాలోని జాతీయ, రాష్ట్ర రహదారులపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే వీలున్న 39 బ్లాక్ స్పాట్‌ల వద్ద ఆర్డీటీ సహకారంతో రూ.11.50 లక్షలతో 200 బోర్డులు పోలీసు శాఖ సిద్ధం చేయించింది. శుక్రవారం స్థానిక తపోవనం సర్కిల్లో 4 అవేర్నెస్ బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణాలు చాలా విలువైనవని, జీవితాలను అతలాకుతలం చేసే రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పోలీసు శాఖతో కలిసి ఆర్డీటీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారతా విభాగం డైరెక్టర్ విశాలాఫెర్రర్, ఆర్డీటీ రీసోర్స్ మొబిలైజేషన్ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ నాగప్ప, డీఎస్పీ ప్రసాదరెడ్డి, సీఐలు ప్రతాపరెడ్డి, వెంకటేష్ నాయక్, విశ్వనాథ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ప్రజాశక్తి-ఉరవకొండ

సిమెంట్ రోడ్డును పరిశీలిస్తున్న జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, ఎంపిపి చంద్రమ్మ, వైస్ ఎంపిపి నరసింహులు

సీసీ రోడ్ల నిర్మాణాల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, ఎంపిపి చంద్రమ్మ, వైస్ ఎంపిపి నరసింహులు సూచించారు. పట్టణంలో రూ.25 లక్షల జెడ్పిటిసి నిధులతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణం పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో రోడ్డు పనులు పూర్తి చేయాలని సూచించారు. సిఎం జగన్ అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే నియోజకవర్గ ఇన్‌ఛార్జి విశ్వేశ్వరరెడ్డి సహకారంలో పట్టణంలో రూ.7 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. వీటితోపాటు రూ.25 లక్షల జెడ్పీ నిధులతో పోలీస్‌స్టేషన్ పక్కన,స్టేట్ బ్యాంక్ వెనుక తదితర ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోనాథ్, మాజీ ఎంపిపి ఎసి ఎర్రిస్వామి, పెన్నఅహోబిలం ఆలయ మాజీ ఛైర్మన్ అశోక్‌కుమార్, నాయకులు అంగదాల అంజి, ఉలిగప్ప, వడ్డే.ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంతకల్లు

కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.నరసయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి కసాపురం రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక హంపిరెడ్డి భవనంలో యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రెండేళ్ల సరెండర్ లీవ్ వెంటనే విడుదల చేయాలని, 2023 కొత్త డిఎ, పిఆర్‌సి ఫిట్‌మెంట్‌ను ప్రకటించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, పారిశుద్ధ, ఇంజినీరింగ్ కార్మికులు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు ఎల్.జగదీష్, నాయకులు ఎన్.రంగనాయకులు, కృష్ణ, హనుమంతు, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

అతి తక్కువ బీమాతో రైతులను ఎలా ఆదుకుంటారు.?

ప్రజాశక్తి-శింగనమల

అతి తక్కువ పంట బీమాతో రైతులను ఎలా ఆదుకుంటారని..? సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్ శుక్రవారం ప్రకటనలో ప్రశ్నించారు. 2022 ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన రైతులను బీమా ద్వారా ఆదుకుంటామని హామీ ఇచ్చిన సిఎం జగన్ ఇప్పుడు ఎలా ఆదుకుంటాడో చెప్పాలని డిమాండ్ చేశారు. పంటల బీమా ముసాయిదా జాబితా ప్రకారం జిల్లాకు కేవలం రూ211.80 కోట్ల భీమా మాత్రమే ప్రకటించడం బాధాకరమన్నారు. ఇంత తక్కువగా పంటల బీమా ప్రకటించడం పట్ల జిల్లా ప్రజాప్రతినిధులు స్పందించాలన్నారు. పంట నష్టం ఆధారంగా పరిహారం సాధించుకునేందుకు రైతులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

ఉరవకొండ : విడపనకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి, జెడ్పిటిసి హనుమంతు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు విద్యతోపాటు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని తిన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ మల్లికార్జున, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గిరిబాబు, ప్రధానోపాధ్యాయులు సురేష్‌బాబు, కో ఆప్షన్ మెంబర్ లతీఫ్, వైసిపి నాయకులు కరణం భీమిరెడ్డి, దేశాయి సిద్ధార్థ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న పాఠశాలలపై చర్యకు డిమాండ్

గుంతకల్లు : విద్యార్థులకు టిసిలు ఇచ్చేందుకు డబ్బులు వసూలు చేస్తున్న ప్రభుత్వ, కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక హంపిరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్‌ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ ప్రయివేట్, ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు టీసీలను ఇచ్చేందుకు డబ్బులు చేయడం దారుణమన్నారు. అలాంటి విద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి, లేనిపక్షంలో ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్‌ఎఫ్ఐ నాయకులు చందు, షమీర్, విజయ్, చెర్రీ, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-ఉరవకొండ

మాట్లాడుతున్న ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని విడపనకల్ ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి, జెడ్పిటిసి హనుమంతు తెలిపారు. శుక్రవారం విడపనకల్ మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో అమ్మఒడి పథకం విడుదల చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సిఎం జగన్ అధికారంలోకి వచ్చాక పేదల విద్యాభివృద్ధికి అగ్రతాంబూలం ఇస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే పేద విద్యార్థుల కోసం అమలు చేస్తున్న అమ్మఒడి, విద్యాకానుక, గోరుముద్ద, వసతి దీవెన, విద్యాదీవెన వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. సిఎం అందించే పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున, విద్యా కమిటీ ఛైర్మన్ గిరిబాబు, కో ఆప్షన్ సభ్యులు లతీఫ్, ప్రధానోపాధ్యాయులు సురేష్‌బాబు, ఉపాధ్యాయ సిబ్బంది, వైసిపి నాయకులు కరణం భీమిరెడ్డి, దేశాయి సిద్ధార్థ, విద్యా కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

అరకొర బీమాతో రైతులకు తీవ్ర అన్యాయం

బెలుగుప్ప : 2022-ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన రైతులకు బీమా మంజూరులో ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్.రాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా ముసాయిదా జాబితా ప్రకారం జిల్లాకు కేవలం రూ.211.80 కోట్లు మాత్రమే మంజూరు కావడం బాధాకరమన్నారు. వాతావరణ ఆధారిత కింద ఒక్క వేరుశెనగ పంట సాగు చేసిన రైతులో సుమారు రూ.65.60 కోట్లు, బత్తాయి-రూ.101.49 కోట్లు, టమోటా-రూ.1.4 కోట్లు, పత్తి పంటకు రూ.43.26 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. వాస్తవ పరిస్థితుల్లో రైతులు పెద్దమొత్తంలో నష్టపోతే ప్రభుత్వం మాత్రం అరకొరగా ప్రకటించడం బాధాకరమన్నారు. పంటనష్టం ఆధారంగా పరిహారం సాధించుకునేందుకు రైతులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం సిటీ : జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని డిఇఒ సాయిరాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులుగా కనీసం పది సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి ఉన్న వారు అర్హులన్నారు. దరఖాస్తు కోసం వెబ్‌సైట్ 'http://nationalawardstoteacher.education.gov.in'లో చూడాలని కోరారు.

ఈ ఆశా యాప్‌పై అవగాహన

గార్లదిన్నె : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిణి డాక్టర్ షమీంతాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఈ ఆశా యాప్‌పై ఆశాకార్యకర్తలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా యాప్‌లో గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలు, నవజాత శిశువుల సేవలు, 6 నెలల నుండి 58 నెలల పిల్లలకు ఇచ్చే ఐరన్ ఫోలిక్ సిరప్, విటమిన్-ఎ ద్రావణం ఇచ్చిన తేదీలను ఎలా ఎలా నమోదు చేయాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు గౌతమి, హనీషా, ఆశా నోడల్ అధికారిణి అరుణకుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిని కలిసిన 'దేగల'

శింగనమల : తెలుగుదేశం పార్టీ నూతన కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్నికైన జిల్లాకు చెందిన గాజుల ఆదెన్నను ఆయన నివాసంలో టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పెద్ద నాగముని, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నరేంద్రకుమార్ యాదవ్, మాజీ ఎంపిటిసి చిక్కాల చంద్రాయుడు, జిల్లా బీసీ సెల్ కార్యవర్గ కార్యదర్శి కొయ్యగుర పెద్దన్న తదితరులు ఉన్నారు.

విద్యార్థికి జన్ సంకల్ప్ ఫౌండేషన్ చేయూత

తాడిపత్రి రూరల్ : మండల పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో తండ్రి లేని ఓ విద్యార్థికి జన్ సంకల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆనంద్‌బాబు చేయూతనందించారు. ఎర్రగుంటపల్లి గ్రామంలో ఉండే పళ్ల మోక్షిత్ పదో తరగతి వరకూ చదివాడు. అయితే ఆర్థిక స్థోమత లేకపోవడంతో విద్యను మధ్యలోనే ఆపేశాడు. విషయం తెలుసుకున్న జన్ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆనంద్‌బాబు విద్యార్థిని పట్టణంలోని మౌర్య స్కూల్‌లో చేర్పించాడు. అనంతరం మొదటి విడతగా రూ.42 వేల చెక్కును మౌర్య స్కూల్ ప్రిన్సిపల్ ఆంజనేయులుకు శుక్రవారం అందజేసినట్లు ఫౌండేషన్ సభ్యులు దాసరి వెంకటనారాయణ తెలిపారు.

6,683 క్వింటాళ్ల సబ్సిడీ వేరుశనగ పంపిణీ

అనంతపురం : జిల్లావ్యాప్తంగా 75వేల మంది రైతులకు 6,683 క్వింటాళ్ల సబ్సిడీ వేరుశనగ విత్తనకాయలు పంపిణీ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌బికెలో విత్తనం కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతుకూ నాణ్యమైన వేరుశనగ కాయలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఫ్యాక్షన్‌కు దూరంగా ఉండాలి : ఎస్ఐ

నార్పల : గ్రామాల్లో నివసించే ప్రజలు ఫ్యాక్షన్‌కు దూరంగా ఉండాలని ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామం బండ్లపల్లి ఎస్సీ కాలనీలో పౌర హక్కులు, ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెలా 30వ తేదీ గ్రామీణ ప్రాంతాల్లో సివిల్ రైట్స్‌డే నిర్వహించి ప్రజలకు పౌర హక్కులు, ప్రభుత్వ చట్టాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ ఫ్యాక్షన్‌కు దూరంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ గొడవలకు దూరంగా ఉంటూ ప్రశాంత జీవనం సాగించాలని సూచించారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ప్రతాప్‌రెడ్డి

అనంతపురం కలెక్టరేట్ : జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా వై.ప్రతాప్‌రెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక గ్రంథాలయంలో సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వై.ప్రతాపరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా హెచ్.రామాంజనేయులు, గౌరవాధ్యక్షులుగా హెచ్.శ్రీనివాసులు, అసోసియేట్ అధ్యక్షులుగా బి.రవికుమార్‌నాయుడు, స్టేట్ ఈసి మెంబర్‌గా పి.కమ్మన్న, ట్రెజరర్‌గా డి.గోవిందు, జాయింట్ ట్రెజరర్‌గా ఎస్.వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఎం.శ్రీపతి, పి.విజయ భాస్కర్, డి.శీనానాయక్, హెచ్.రామాంజినమ్మ, జాయింట్ సెక్రటరీలుగా ఇంతియాజ్ అహ్మద్, వీ.వీరనారాయణరెడ్డి, కెఎం.బాషా, సి.వెంకటలక్ష్మి, ముఖ్య సలహాదారులుగా కె.శివశంకర్‌ప్రసాద్, జి.కృష్ణయ్య, ఎ.వేణుగోపాలరాయుడు, ప్రాంతీయ కార్యదర్శులుగా హెచ్.నాగరాజు, ఎమ్.భోజ్జేనాయక్, ఎస్. జయరాములు, జి.కృష్ణ, ప్రచార కార్యదర్శి ఎస్.ఖాజా మొద్దీన్, కార్యవర్గ సభ్యులుగా సి.జయసింహరాజు, ఆర్.మల్లికార్జున, బి.శంకర్ ప్రసాద్, ఏ.కావేరి, పి.వెంకటేశ్వర్లు, బాలచంద్ర, ఏ.బాబాప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఎల్ఎం.ఉమామోహన్‌రెడ్డి, కార్యదర్శి పి.రమా, మాజీ ఛైర్మన్ ఎల్ఎం.మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

ESTD : 1992

- PAEDIATRICS
- NICU with All facilities
- పురిటి పిల్లలు మరియు చిన్న పిల్లల శస్త్ర చికిత్స

బేబి హాస్పిటల్
హైమ టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్

సాయినగర్ 2వ క్రాస్, అనంతపురం

Ph : 08554 - 274278

Dr.G.NAGA MOHAN
Paediatrician & Neonatologist

Dr.H.HYMA
M.B.B.S., D.G.O
(Manipal Univertity)
Obsterician Gynaecologist
& Infertility Specialist

సంతాన సాఫల్యతకు : ICSI, IVF (టెస్ట్‌ట్యూబ్ బేబి), ఎంబ్రియో బ్యాంక్, బ్లాస్టోసిస్ట్ కల్చర్ సెమన్ బ్యాంక్, PESA, IUI ల్యాపరోస్కోపి, హిస్టరోస్కోపి ఆపరేషన్లు మొ॥



ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

డాక్టర్స్ డే
ప్రత్యేక అనుబంధం
అనంతపురం

12 పేజీలు 01.07.2023

వైద్య పితామహుడు

బిసి.రాయ్

2 | 6

సేవా మార్గం.. వైద్య వృత్తి..!

ఆరోగ్య అవగాహన ముఖ్యం
జిల్లా వైద్యాధికారి డా॥వీరబ్బాయి

శ్రేయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
కిడ్నికేర్, యూరాలజి & గైనకాలజి సెంటర్

H.No 13-2-143, Shirdi Nagar, Near RTC Bus Stand, ANANTHAPURAMU
Ph: 08554-224999, Cell : 9494745376

డా॥ జి. చంద్రమోహన్
MBBS,MS,M.CH(Urology)
యూరాలజిస్ట్

డా॥పి.రాజ్యలక్ష్మి
MBBS,DGO.
ప్రసూతి & గర్భకోశ వ్యాధి నిపుణులు

మా ప్రత్యేకతలు :- కిడ్నీస్టోన్స్, బ్లాడర్ స్టోన్స్, ప్రొస్టేట్ గ్రంధి వాపు, కిడ్ని బ్లాడర్, ప్రొస్టేట్ క్యాన్సర్ వ్యాధులకు అత్యాధునిక పరికరములతో (ఎండోస్కోపి, లేజర్)ల ద్వారా ఆపరేషన్‌లు ఎ.వి.ఫిష్టులా ఆపరేషన్లు చేయబడును, సెక్స్ సంబంధిత వ్యాధులకు, మగవారిలో సంతానలేమికి మరియు ఇతర మూత్ర సంబంధిత వ్యాధులకు చికిత్స చేయబడును.

అడ్వాన్స్‌డ్ ల్యాపరోస్కోపిక్ ఆపరేషన్లు చేయబడును

గైనకాలజీ విభాగము :- గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ వైద్య సౌకర్యం. ఋతుస్రావ సమస్యలకు వైద్యము. సంతానము లేని దంపతులకు కౌన్సిలింగ్ మరియు వైద్యము, వీర్యకణాల లోపానికి ఐ యు ఐ ద్వారా గర్భధారణ. కుటుంబ నియంత్రణ సలహాలు మరియు ఆపరేషన్, బటన్ హోల్ ఆపరేషన్, స్కానింగ్ ద్వారా స్త్రీ సంబందిత వ్యాధుల ఖచ్చితమైన నిర్ధారణ, స్త్రీ సంబంధిత కాన్సర్లు ప్రాథమిక దశలో గుర్తించుట, గర్భసంచిలో గడ్డలకు, ఇన్ఫెక్షన్లకు ఆధునికమైన, హిస్టిరోస్కోపి ఆపరేషన్ ద్వారా చికిత్స.



HOLMIUM LASER MACHINE

కిడ్నీలో రాళ్లకు లేజర్ చికిత్స (RIRS)

అన్ని రకాల మూత్రపిండాల సమస్యలకు అధునాతనమైన పద్ధతుల్లో వైద్య సేవలు అందించబడును.

అత్యాధునికమైన ల్యాబ్, X-Ray, ECG, Ultrasound సౌకర్యం కలదు

అర్హులైన వారికి వై.ఎస్.ఆర్.వైద్య సేవ ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయబడును.

సంప్రదించు వేళలు :- ఉ॥10 -00 ని॥ నుండి మ॥ 2-30 గం॥ వరకు & సా॥ 6-00 గం॥ నుండి రాత్రి 8-00 గం॥ల వరకు

ధూమపానం ఆరోగ్యానికి హానికరం సంపూర్ణ ఆరోగ్యానికి అవరోధం...

శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర చెస్ట్ & అలర్జి క్లినిక్

13-2-542, రైల్వే స్టేషన్ దగ్గర, రామచంద్రనగర్, అనంతపురం.
ఫోన్ : 08554- 238711, 92470 57626

అలర్జి, ఆస్తమా, టి.బి., పొగత్రాగటం మరియు ఊపిరితిత్తులకు సంబంధించిన అన్ని రకాల సమస్యలకు చికిత్స కోసం సంప్రదించండి.

GeneXpert machine for DIAGNOSIS OF TUBERCULOSIS

Pulmonary Function Test DLCO | SLEEP LAB | ల్యాబ్

ల్యాబ్ మరియు X-ray సౌకర్యం కలదు.

అధునాతనమైన కంప్యూటర్ పరికరం (పిఎఫ్‌టి) ద్వారా ఊపిరితిత్తుల సామర్థ్యం కనుగొని మెరుగైన చికిత్స అందించబడును.

R.S. TOWERS

Dr. R.Sudhindra
M.D.,(TB & RD)
Chest Physician, Anantapur

మూర్ఛరోగం, పక్షవాతం, దీర్ఘకాలిక తలనొప్పి, నరాలబలహీనత, వణుకురోగం, మెడ, నడుము, కండరాల నొప్పులు, మతిమరుపు మొదలగు అన్ని రకములైన నరముల సంబంధిత వ్యాధులకు ప్రత్యేక చికిత్స కలదు.

TESTS AVAILABLE
ENMG (Nerve Conduction Study) మరియు E.E.G

Dr. B.Venkata Ramana
M.D.(Gen), D.M. (Neurology)
NEUROLOGIST
Ex. Assistant Professor Neurology, SVIMS, Thirupathi

అపారమైన అనుభవం కలిగిన న్యూరో ఫిజిషియన్ డాక్టర్ బి. వెంకట రమణ గారి ఆధ్వర్యంలో నడపబడుతున్న మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి

SRINIVASA NEURO & MULTI SPECIALITY HOSPITAL

14-455, Opp.Thippaiah Motor Hero Show Room, Kamalanagar, ANANTHAPURAMU - 515 001. A.P.,

24/7 EMERGENCY SERVICE

24 గంటల పాటు ల్యాబ్ సౌకర్యం కలదు. Ph : 08554 - 243411

EMERGENCY 24 HOUR SERVICE

అమ్మ హాస్పిటల్

Ph : 08554-275555, 08554-275656, Cell : 9492 275656, 9493 275656

Dr. M. Dinakar, M.B.B.S., DCH
(Kurnool Medical College)
Fellowship in Neonatology (Bharathi vidya Peet, Pune)
Ex-Consultant : RDT Hospitals (Bathalapalli)
Ex-Consultant : CLOUD NINE Hospitals (Bangalore)

Dr. C. Sankar Narayana
M.D. (Pediatric) DCH
Ex-Consultant-APPOLLO Hospitals
Asst. Professor: Govt. Medical College, ATP

Dr. S. Moulali Basha
M.B.B.S., DCH., (DNB)
Ex-Consultant:
ST. Theressa Hospital (Hyd.)

మా ప్రత్యేకతలు : పురిటి పిల్లల విభాగం :
- ప్రత్యేక వెంటిలేటర్‌తో కూడిన పురిటి పిల్లల ఇంటెన్సివ్ కేర్ యూనిట్
- Kangaroo Mather Care
- Mother Feeding Room For NICU
- 24 గంటలు నిపుణులైన చిన్న పిల్లల వైద్యుల పర్యవేక్షణ.
- C-PAP (చిన్న వెంటిలేటర్)
- Warmers, LED Phototherapy
- Neonatal Ventilaters

చిన్న పిల్లల విభాగాలు :
- ప్రత్యేక చిన్నపిల్లల ఇంటెన్సివ్ కేర్ యూనిట్
- చిన్న పిల్లల జనరల్ వైద్య విభాగం
- చిన్నపిల్లల సర్జరీ విభాగం
- చిన్న పిల్లల ఆప్తమాలజి విభాగం
- చిన్న పిల్లల చెవి, ముక్కు, గొంతు విభాగం
- చిన్నపిల్లల గుండె వ్యాధులు
- చిన్నపిల్లల నరాల వ్యాధులు
- చిన్నపిల్లల మూత్రపిండముల వ్యాధులకు ప్రత్యేక చికిత్స కలదు.

#13-1-147, Beside Chandra Hospital, Kanchani Complex, Shirdi Nagar, ANANTAPURAMU

+91 - 9594943636, 9852445244

అన్ని రకములైన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సౌకర్యం కలదు

SUNRAY HOSPITAL
(A Unit of SVR Neuro & Nephro Care)

డా॥ రోహిత్ రెడ్డి .ఎ
MBBS., MS, M.Ch (Neurosurgery) (Gold Medalist)
కన్సల్టెంట్ బ్రెయిన్ & స్పైన్ సర్జన్

డా॥ ఎం. సురేంద్ర బాబు
MBBS., MD (Gen Physician)
కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ & ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్

డా॥ పి. గిరిధర్ యాదవ్
MBBS., DCH
పీడియాట్రిక్స్ (చిన్నపిల్లల వైద్యనిపుణులు)

డా॥ ఆర్. రాహుల్
MBBS., MD, ANAESTHESIA
క్రిటికల్ కేర్

డా॥ కె. హర్ష వినయ్
MDS (OMFS)
చీలిక మరియు క్రానియోఫేషియల్ శస్త్రచికిత్స

న్యూరోసర్జరీ | నెఫ్రాలజీ | పీడియాట్రిక్స్ | జనరల్ మెడిసన్ | క్రిటికల్ కేర్
ఓ.ఎమ్.ఎఫ్.ఎస్. | ఈ.ఎన్.టీ | జనరల్ సర్జరీ | యూరాలజీ | ఆర్థోపెడిక్స్ | రేడియాలజీ

మా ప్రత్యేకతలు
- 24/7 అత్యవసర సేవలు & క్రిటికల్ కేర్
- సి.టి. స్కాన్ • అల్ట్రాసౌండ్ • ఎక్స్-రే
- అడ్వాన్స్‌డ్ ఐ.సి.యు & లామినార్ థియేటర్లు
- 24/7 డయాలసిస్ సర్వీస్

CT Scan | X-Ray | Ultra Sound Scan

డో.నెం. 4-1-879, నడివంక - జంక్షన్ బళ్ళారి రోడ్, అనంతపురం - 515001.
08554-282256

24/7 SERVICE

24/7 అంబులెన్స్ సౌకర్యం కలదు.

బ్రెయిన్ ఎటాక్‌కు తక్షణ వైద్యం అవసరం

సన్ రే హాస్పిటల్ డాక్టర్ రోహిత్ రెడ్డి



డాక్టర్ ఎ.రోహిత్‌రెడ్డి

బ్రెయిన్ ఎటాక్ వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక మంది మరణిస్తున్నారని, ఇందుకు తక్షణ వైద్యం అవసరమని కన్సల్‌టెంట్ బ్రెయిన్ అండ్ స్పైన్ సర్జన్ డాక్టర్ సన్ రే హాస్పిటల్ డాక్టర్ ఎ.రోహిత్ రెడ్డి తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ బ్రెయిన్‌స్ట్రోక్ వల్ల కొంతమంది నడవలేని, మరికొంతమంది పని చేసుకోలేని స్థితిలో ఉంటున్నారని అన్నారు. హార్ట్ అటాక్ తర్వాత ప్రపంచ వ్యాప్తంగా బ్రెయిన్‌స్ట్రోక్ అనేక మందిలో మరణానికి కారణమవుతోందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం అమెరికా వంటి దేశాల్లోనే ప్రతి సంవత్సరం 6 లక్షల మందికి పైగా బ్రెయిన్‌స్ట్రోక్ బారిన పడుతున్నారన్నారు. మనదేశంలో ప్రతి 45 క్షణాలకు ఒకరు దీనికి గురవుతున్నారన్నారు. కానీ ఈమధ్య అనేక కొత్త మందులు లభ్యమవుతున్నాయని తెలిపారు. ఒకప్పుడు పక్షవాతం వస్తే 'అంతే..ఇక ఏమీ చేయలేము' అనే పరిస్థితి ఉండేదన్నారు. కానీ వెంటనే వైద్యం ప్రారంభించడం వల్ల బ్రెయిన్‌స్ట్రోక్ వల్ల జరిగే నష్టాన్ని నివారించవచ్చని తెలిపారు. మొదటి గంటలో వైద్యం ప్రారంభించడం వల్ల అవయవాలు దెబ్బతినడాన్ని నిరోధించగలమన్నారు. అందువల్ల బ్రెయిన్‌స్ట్రోక్ లక్షణాలు కనపడితే వెంటనే వైద్యుని సంప్రదించాలన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ అంటే వైద్య పరిభాషలో బ్రెయిన్ అటాక్ అని తెలిపారు. అందరూ అనుకున్నట్లు గుండెపోటు కాదన్నారు. బ్రెయిన్ అటాక్ అనేది మెదడుకు రక్తప్రసరణ తగ్గడం లేదా రక్తకణాలు చిట్లి పోవడం ద్వారా సంభవిస్తుందని తెలిపారు. అలా రక్తప్రసరణ ఆగిపోవడం వల్ల మెదడులోని కణాలు ఆక్సిజన్ (ప్రాణవాయువు) అందక చనిపోతుంటాయన్నారు. ఈ కణాలు పని చేయకపోవడం వల్ల రోగికి ఇబ్బందులు వస్తాయని తెలిపారు. ఎనభై శాతం మందిలో రక్తనాళాలు మూసుకుపోయి, రక్తప్రసరణ ఆగిపోవటం వల్ల మెదడు పోటు వస్తుందని తెలిపారు. ఇరవై శాతంలో మాత్రం రక్తనాళాలు చిట్లిపోయిన వారికి ప్రాణహాని ఎక్కువగా ఉంటుందన్నారు. మెదడుపోటు వలన కాలు, చెయ్యి పడిపోవడం, శరీరంలో ఒక పక్క స్పర్శ లేకపోవడం, మాట్లాడలేకపోవటం, గుర్తు లేకపోవటం, మరుపు రావటం, తూలి పడిపోతూండటం, కళ్ళ తిరగటం, ఆహారం మింగలేకపోవటం, చూపు పోవటం వంటి నష్టాలు జరగవచ్చని తెలిపారు. అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొవ్వుశాతం, ధూమపానం, మద్యపానం (ఆల్కహాల్) సేవించే వారికి, గుండె జబ్బు కలవారికి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు.

లక్షణాలు: నడకలో ఇబ్బంది, ఒక కాలూ, చెయ్యి పని చెయ్యకపోవడం, శరీరంలో ఒక పక్క తిమ్మిరిగా ఉండటం, ఏదైనా వస్తువును సరిగా పట్టుకోలేకపోవటం, నడకలో ఇబ్బందిగా ఉండటం, మాట తడబడటం లాంటివి వస్తే వెంటనే వైద్యుని సంప్రదించాలని సూచించారు. ఒక్కోసారి రోగికి తెలియకపోవచ్చని, పక్కనున్న వారు ఎవరైనా గుర్తిస్తే వెంటనే ఆస్పత్రికి తరలించాలన్నారు. మీ పక్కనున్న వారిలో ఎవరికైనా ఇలాంటి లక్షణాలు గుర్తిస్తే వెంటనే వైద్యుని వద్దకు తీసుకువెళ్లాలని సూచించారు. ఎదుటివారు చెప్పేది అర్థం చేసుకోలేకపోవటం, రెండు కళ్లల్లో చూపు తగ్గిపోవటం, తూలిపోవటం, పడిపోతూండటం, అకస్మాత్తుగా తీవ్రమైన తలనొప్పి రావటం, ఆహారం మింగలేకపోవటం వంటి లక్షణాలు కూడా బ్రెయిన్ అటాక్‌కు కారణమవ్వచ్చని తెలిపారు. వీలైనంతవరకు తగిన వైద్యుడిని సంప్రదించి సూచనలు సలహాలు తీసుకోవటం మంచిదన్నారు.

వైద్య పితామహుడు 'బిసి రాయ్'

సామాన్యునికి మెరుగైన వైద్యం ఆయన ఆశయం

మానవ సేవే మాధవ సేవ అనే నానుడి వైద్యుల నుంచి పుట్టిందని గర్వంగా చెప్పవచ్చు. అందుకే ఆరోగ్యం బాగుచేసిన వైద్యుడిని భగవంతునితో సమానంగా చూస్తారు. అలాంటి కోవకు నిలువెత్తు నిదర్శం బిసి రాయ్. అందుకే ఆయన చరిత్రలో చిరస్మరణీయులుగా చిరస్థాయిగా నిలిచారు. అలాంటి గొప్ప మహానుభావుడి అడుగుజాడలలో నడిస్తే జీవితానికి, వైద్య రంగానికి సార్థకత ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. పవిత్రమైన వైద్యవృత్తిని చేపట్టిన నేటి, రేపటి వైద్యులు, వైద్యులను ఆరాధిస్తున్న ప్రజల కోసం డాక్టర్స్ డే ప్రాముఖ్యత గురించి అందిస్తున్నాం.

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే మహోన్నతమైన సంకల్పం గల గొప్ప వ్యక్తి డాక్టర్ బిసి రాయ్. డాక్టరు బిదాన్‌చంద్రరాయ్ వైద్య వరంగానేగాక రాజకీయంగానూ ప్రతిభను కనపరిచిన మానవతావాదిగాను, ప్రజ్ఞాశాలిగా చెప్పవచ్చు. ఆయన జీవితంలో వైద్య, రాజకీయ రంగాల్లో ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించారు. తన జీవితాన్ని వైద్యరంగానికి అంకితమిచ్చిన మహోన్నత వ్యక్తి బిసి రాయ్ జన్మదినం, వర్ధంతి సందర్భంగా వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నాం. అలాంటి మహోన్నత వ్యక్తిని గుర్తు చేసుకోవడం సముచితంగా ఉంటుంది. వైద్యవృత్తిని పవిత్రంగా భావించిన డాక్టర్ బిసిరాయ్ జాతిపిత మహాత్మాగాంధీకి వ్యక్తిగత వైద్యునిగా పనిచేశారు. ప్రజలకు వైద్యం అందించడాన్ని జీవితాశయంగా ఎంచుకున్నారు. బీహార్ రాష్ట్రంలోని బంకిపూర్‌లో ప్రకాష్‌చంద్రరాయ్, అఘోరకామినీదేవి దంపతులకు రాయ్ 1882 జులై 1న జన్మించారు. ఆయన 1906లో ఎల్ఎంఎస్ ఉత్తీర్ణులయ్యారు. 1908లో ఎమ్‌డి పాసయ్యారు. 1911లో ఎఫ్ఆర్‌సిపి పరీక్ష, అదే సంవత్సరంలో ఎఫ్ఆర్‌సిఎస్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. మాతృదేశానికి తిరిగొచ్చి గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ కలకత్తా యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్‌గా బాధ్యతలు నిర్వహించారు. 1922 నుంచి 1929 వరకు కలకత్తా మెడికల్ జర్నల్‌కు ఎడిటర్‌గా పనిచేశారు. 1929–30 సంవత్సరాలలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేశారు. 1931లో కలకత్తా కార్పొరేషన్‌కు మేయర్‌గా ఎన్నికయ్యారు. 1937–38లో ఐఎంఎ ప్రెసిడెంట్‌గా పని చేశారు. 1938లో బెంగాల్ ప్రొవిన్సియల్ కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1940లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ప్రథమ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 1941 నుంచి 1945 వరకు కలకత్తా యూనివర్శిటీకి వైస్‌ఛాన్సలర్‌గా ఎన్నికయ్యారు. 1947లో ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. 1948 జనవరి 23న పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. 1962 జులై 1న డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ మృతి చెందారు. తన జీవిత గమనంలోని అనుక్షణం ప్రజా సేవకు ప్రాధాన్యతనిచ్చి మానవతావాదాన్ని చాటిన సేవాప్రదాత డాక్టర్ బిసి రాయ్‌ని నేడు స్మరించుకుందాం. అయన అడుగు జాడల్లో ప్రతి వైద్యుడు నడిచి ప్రజాసేవలో పాత్ర వహించాలని కోరుకుందాం.

సంతాన సాఫల్యతకు నమ్మదగిన నేస్తం...

హైమ టెస్ట్‌ట్యూబ్‌బేబి సెంటర్

డాక్టర్ హైమ

భార్యా భర్తల మధ్య అవగాహన లోపం దాంపత్య జీవితంలో సమస్యలు, భార్యాభర్తల ప్రత్యుత్పత్తి వ్యవస్థలో లోపాలు, ఇంటా బయట మానసిక ఒత్తిడి యాంత్రిక జీవనం లాంటి సమస్యలు సంతాన లేమికి ప్రధాన కారణాలు. ఇటువంటి సమస్యలకు కారణాలను సమగ్రంగా కనుగొనటానికి అంతర్జాతీయ స్థాయిలో అత్యాధునిక పరికరాలతో వ్యాధి నిర్ధారణ చేసి సంతాన సాఫల్యంలో సత్ఫలితాలను అందిస్తోంది జిల్లా కేంద్రంలోని హైమ టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్. ఇది రాయలసీమలోనే మొట్టమొదటి సారిగా తొలి టెస్ట్‌ట్యూబ్ బేబిని అందించిన ఏకైక సంస్థ. ప్రజాశక్తి డాక్టర్స్‌డే ప్రత్యేక అనుబంధం సందర్భంగా డాక్టర్ హైమ పలు విషయాలను తెలియజేశారు.

ప్రశ్న: సంతాన సాఫల్యతకు ఎప్పుడు ఎవరు చికిత్స తీసుకోవాలి?

జవాబు: సంతానలేమి తరతరాలుగా వస్తున్న సమస్య. పెళ్లి అయిన వారిలో 20 శాతం వరకు ఏదో ఒక రూపంలో దీని వలన బాధ పడుతున్న వారు ఉన్నారు. ప్రస్తుత వైజ్ఞానిక యుగంలో ఈ సమస్యలకు పరిష్కారం ఉంది. పెళ్లి అయిన దంపతులకు ఒక సంవత్సరం తరువాత కూడా గర్భం సహజంగా రాకుంటే వెంటనే డాక్టర్ సూచనలు తీసుకోవటం మంచిది. 30 సంవత్సరాలు పైబడిన వారు ముందుగానే జాగ్రత్తలు తీసుకోవటం మరింత ఉత్తమం.

ప్రశ్న: సంతానలేమికి కారణాలు?

జవాబు: సంతాన లేమికి 40 శాతం భర్తలోను, 40 శాతం భార్యలోను, 20 శాతం ఇద్దరిలోను లోపాలు ఉంటాయి. భర్తలో వీర్య కణాలు తక్కువగా ఉండడం కానీ అసలు లేకపోవటం కాని జరుగుతుంది. భార్యలో రుతుక్రమం లోపాలు (హార్మోన్ల సమస్యలు), గర్భసంచి లోపాలు, ట్యూబ్ బ్లాక్స్, ఫైబ్రాయిడ్స్, ఎండో మెట్రియాసిస్, అండం పెరుగుదల లోపాలు, ఫెల్విక్ ఇన్‌ఫెక్షన్. వీటికి చికిత్స తీసుకుంటే సంతాన భాగ్యం కలిగే అవకాశాలున్నాయి.

ప్రశ్న: ఏఆర్‌టి (ART)అంటే ఏమిటి?

జవాబు: కృత్రిమ గర్భదారణ ప్రక్రియ. IUI (ఇంట్రాయుట్రైన్ సెమెన్ ఇన్ సెమినేషన్) ప్రాసెస్ చేసిన వీర్యాన్ని నేరుగా గర్భాశయంలోకి ప్రవేశపెట్టుట. ఈ పద్ధతి భర్త యొక్క సెమెన్ కౌంట్ తక్కువగా ఉన్నప్పుడు భార్యకు సర్వేకల్ సమస్యలు సర్వేకల్ యాంటీ బాడీస్ ఉన్నప్పుడు చేయు పద్ధతి

IVF-ET **(టెస్ట్‌ట్యూబ్ బేబి)** : (ఇన్‌విట్రో ఫర్టిలైజేషన్- ఎంబ్రియో ట్రాన్స్‌ఫర్) అండమును వీర్యకణాలను ఫలదీకరించి గర్భాశయంలోకి ప్రవేశపెట్టటం

ICSI **(ఇంట్రాసైటో ప్లాసిమిక్ స్పెర్మ్ ఇంజక్షన్) :** అండము నందు వీర్యకణములను ఇన్జెక్టు చేసి ఫలదీకరణము జరుపుతారు. ఇది వీర్యకణాలు అతి తక్కువ ఉన్న వారికి ఉపయోగం.

PESA: **(పెర్‌కుటేనియస్ ఎపిడిడిమల్ స్పెర్మ్ ఆస్పిరేషన్):** ఎపిడిడిమస్ నుండి స్పెరం తీసుకుంటు. యజోస్‌స్పెరం (సెమెన్ వీర్యం వీర్యకణాలు అసలు లేనివారికి) పిఇసిఎ చికిత్స ద్వారా వైద్యం అందించవచ్చును.

ప్రశ్న: ఇది ఎవరికి చేస్తారు?

జవాబు: గర్భసంచి ట్యూబ్స్ రెండు చెడిపోయి బ్లాక్ అయినప్పుడు వీర్య కణాలు తక్కువగా కాని, అసలు లేకపోవడం కాని ఎండోమెట్రిమెసిస్ (గ్రేడ్4, ప్రిమెచ్యూర్ ఒవెరియన్ ఫెయిల్యూర్స్ మొదలగు వాటికి ఎఆర్‌టి పద్ధతి ద్వారా సంతానం కలుగునట్లు చేయవచ్చును.

బ్లాస్టోసిస్టు కల్చర్ : ఎంబ్రియోను 5 రోజులు ఇంక్యుబేటర్ పెంచిన తరువాత గర్భాశయంలో ప్రవేశపెట్టుట. ఈ పద్ధతి పలుమార్లు ఐవిఎఫ్ ఫెయిల్యూర్ అయినవారికి ఎంతో ఉపయోగం.

VITRIFICATION(ఎంబ్రియో **బ్యాంకింగ్) :** ఐవిఎఫ్, ఐసిఎస్ఐ పద్ధతి ద్వారా ఎంబ్రియో ట్రాన్స్‌ఫర్ చేసినప్పుడు ఒకటి లేదా రెండు ఎంబ్రియోస్‌ను గర్భాశయంలో ప్రవేశపెడతారు. ఎక్కువగా ఉన్న ఎంబ్రియోస్‌ను విట్రిఫికేషన్ పద్ధతి ద్వారా బ్యాంకింగ్ చేస్తారు. ఈ బ్యాంకు చేసిన ఎంబ్రియోస్‌ను నెక్స్ట్ ప్రెగ్నెన్సీకి గాని ఐవిఎఫ్ సక్సెస్‌గాని వారికి మరలా చేసుకునుటకు భవిష్యత్తులో ఐవిఎఫ్ ప్రక్రియ అంతా చేయనవసరం లేకుండా డైరెక్టుగానే ఎంబ్రియో ట్రీట్‌మెంట్ (ఇటి) చేయించుకోవచ్చును.

మైక్రోస్కోపిక్ ట్యూబల్ రికెనలైజేషన్ : ట్యూబెక్టమీ, బటన్‌హోల్ ట్యూబెక్టమి చేయించుకున్న స్త్రీలకు మరలా శస్త్ర చికిత్స పద్ధతి ద్వారా సంతానం కలుగునట్లు చేయవచ్చును.

ప్రశ్న: హిస్ట్రోస్కోపి, ల్యాపరోస్కోపి ఎవరికి అవసరం?

జవాబు: సంతాన సాఫల్యతకు అవరసమైన సాధారణ పరీక్షల ద్వారా గుర్తించలేని సమస్యలను హిస్ట్రోస్కోపి, ల్యాపరోస్కోపి ద్వారా గుర్తించవచ్చును. బ్లాక్ అయిన ట్యూబులను ఓపెన్ చేయవచ్చును. గర్భాశయం గోడలు అతుక్కొని ఉన్న వాటిని విడదీయవచ్చును.(సెప్టేట్యూటర్స్).

పుట్టుకతో గర్భాశయంలో వచ్చిన తేడాలు సరిదిద్దుట.

PCOD- OVARIAN DRILLING (అండం పెరుగుదల లోపం ఉన్నవారికి)

MYOMECTOMY-గర్భ సంచిలో గడ్డలు తీసివేయుట ENDOMETRIOSIS కొరకు OVARIAN CYSTECTOMY (అండాశయంలోని గడ్డలు మాత్రమే తీసివేయుట)

ట్యూబ్స్, పేగులు, అండాశయం, గర్భసంచి అన్నీ అతుక్కుపోయినవి విడదీయుట - ADHESIOLYSIS.

VARICOCOELECTOMY

ఈ రకంగా టెస్టుబేబీ విధానం ద్వారా 20 సంవత్సరాల అనుభవంతో సంతాన యోగం కల్పించేందుకు హైమ టెస్ట్‌ట్యూబ్ సెంటర్ యాజమాన్యం కృషి చేస్తున్నది. సంతానం కోసం పెద్ద నగరాలకు వెళ్లకుండా అనంతపురంలోనే అంతర్జాతీయ అధునాతన సౌకర్యాలతో సేవలను అందిస్తున్నట్లు డాక్టర్ హైమ తెలిపారు.

అత్యాధునిక వైద్యశాల 'ఆశ'

ప్రపంచ స్థాయి గుర్తింపు పొందేలా అరుదైన శస్త్ర చికిత్సలు అంతర్జాతీయ ఖ్యాతి గడించిన డాక్టర్ సోమయాజులు

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లాకు చెందిన ఆశ ఆసుపత్రి ఎమ్‌డి, ప్రముఖ లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ జివి సోమయాజులు ఆధునాతన పద్ధతులలో మెరుగైన వైద్య సేవలను అందిస్తూ అంతర్జాతీయ ఖ్యాతి పొందారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ.. జిల్లాలో రెండు దశాబ్ధాలుగా సేవలు అందిస్తున్న తాము ప్రజలకు నూతన పద్ధతులలో ఆధునిక వైద్యం చేరువయ్యే దిశగా ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. భారతదేశంలోనే ప్రఖ్యాతి గాంచిన 40 మంది ప్రముఖ వైద్యులలో తాను ఒక్కరిగా ఉండడం సంతోషంగా ఉందన్నారు. అతి తక్కువ సమయంలో పైల్స్ ఆపరేషన్ చేయటం వల్ల వరల్డ్, గిన్నీస్ రికార్డులు లభించడం గర్వంగా వుందన్నారు. అందుకే ఎవరికైనా ప్రాణాప్రాయం మీదకు వస్తే ముందుగా గుర్తుకు వచ్చేది 'ఆశ' అన్నారు. జిల్లా కేంద్రంలో అత్యాధునిక పద్ధతుల్లో మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో ఆశ ఆస్పత్రిని నెలకొల్పామని పేర్కొన్నారు. ప్రాణాప్రాయ స్థితిలో ఉన్న వారికి సైతం అరుదైన శస్త్ర చికిత్సలు చేసి జీవితాన్ని నిలబెట్టడంలో ముందున్నా మన్నారు. ఈ పరిస్థితుల్లో ఎన్నో సమస్యలను సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నామని చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిసున్నామన్నారు. జిల్లాలో మెట్టమొదటి సారిగా (విఎఎఫ్‌టి) అత్యాధునిక పరికరాల ద్వారా షిష్టులా (నూతి) ఆపరేషన్ విజయవంతంగా చేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందామన్నారు. ఎప్పటికప్పుడు నూతన వైద్య విధానాలను అవలంభించి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్టు తెలిపారు. కుట్లు, కోతలు లేకుండా అత్యాధునిక పద్ధతుల్లో అధిక రక్తస్రావం లేకుండా అపెండిక్స్, గాల్ బ్లాడర్, వరిబీజం, పేగు మడత, డయాగ్నస్టిక్, ల్యాప్రోస్కోపి, బవేరియన్ సిస్ట్, గర్భసంచి తొలగించుట, మొదలగు వ్యాధులకు ల్యాప్రోస్కోపిక్ పద్ధతి ద్వారా శస్త్ర చికిత్స అందిస్తున్నామని వెల్లడించారు. ఆపరేషన్ లేకుండానే మొలలు, ఐఆర్‌సి అనే పద్ధతి ద్వారా అత్యాధునిక పద్ధతుల్లో చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు. లక్షకు పైగా పైల్స్ ఆపరేషన్లు చేసి గుర్తింపు పొందామని చెప్పారు. రాష్ట్ర ఆప్నా అధ్యక్షులుగా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల యాజమాన్య సంఘం ఉపాధ్యక్షులుగా వైద్య రంగం అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఆస్పత్రిలో కార్డియాలజీ ల్యాప్రోస్కోపిక్ సర్జరీ, న్యూరాలజీ, యురాలజి, న్యూరోసర్జరి సూపర్ స్పెషాల్టీస్‌తో పాటు జనరల్ సర్జరీ గైనకాలజీ, ఆర్థోపెడిక్, ఇఎన్‌టి, ఆప్తయాలజీ స్పెషాల్టీ వైద్య సేవలు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. ఐసియు, ఐసిసియు, 2డి ఇసిహెచ్‌ఒ, టిఎంటి, ఆల్ట్రా సౌండ్ స్కాన్, వీడియో ఎండోస్కోపి, 24 గంటలు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచామన్నారు. క్యాన్సర్‌కు ఆరోగ్యశ్రీ ద్వారా ఆధునిక వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. నిరంతరం యజమాన్య పర్యవేక్షణలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా కృషి చేస్తున్నామని తెలియజేశారు.





ఆస్తమా నియంత్రణ మన చేతుల్లోనే ...

ప్రముఖ ఛాతి వైద్యులు డాక్టర్ రంగుసుధీంద్ర



సమాజంలో నిత్యం పెరుగుతున్న వాతావరణ కాలుష్యం, పారిశ్రామీకీకరణ, అపరిశుభ్రత తదితర కారణాల వల్ల నానాటికీ ఆస్తమా వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగు తోంది. ప్రపంచం మొత్తం మీద ప్రతి వంద మందిలో పది మందికి పైగా ఆస్తమాతో బాధపడుతున్నారు.డాక్టర్స్ డే సందర్భంగా అనంతపురం నగరంలో దశాబ్దకాలానికి పైగా అత్యున్నత వైద్య సేవలు అందిస్తు ఆస్తమా, అలర్జీ, టిబి, పొగతాగటంపై అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న డాక్టర్ రంగు సుధీంద్ర ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్యూలో పలు విషయాలను వివరించారు.

ప్రజాశక్తి : ఆస్తమా అనగా?

డాక్టర్ : ఆస్తమా ఊపిరితిత్తులలోని శ్వాసనాళాలకు సంబంధించింది. శ్వాస నాళాలలో కలిగే అలర్జీని ఆస్తమాగా పిలుస్తారు. ఈ వ్యాధి లక్షణాలున్న వారు తరచు శ్వాస తీసుకునుటలో ఇబ్బంది పడతారు. శ్వాసనాళాల గోడలలోని కండరాలు బిగుసుకు పోవటం, శ్వాసనాళాలలోని లైనింగ్ కణాలు ఉబ్బటం, శ్వాసనాళాలలో అధికంగా మ్యూకస్ (గళ్ళ) పేరుకు పోవటం వల్ల శ్వాసలో ఇబ్బందులు కలగటం జరుగుతుంది. ఇలాంటి లక్షణాలు కనబడితే ఆస్తమాగా గుర్తిస్తాము.

ప్రజాశక్తి : ఇది ఎవరెవరికి వస్తుంది?

డాక్టర్ : ఇది వంశపారంపర్యంగా వచ్చే వ్యాధి. అలా అని అందరికి వస్తుందని చెప్పలేం. అయితే అంటువ్యాధి మాత్రం కాదు. అన్ని రకాల వయస్సు వారికి ఆస్తమా వచ్చే అవకాశాలున్నాయి. చిన్నప్పుడే ఆస్తమాను గుర్తిస్తే వయస్సు పెరిగే కొద్దీ సరైన మందులు వాడితే జబ్బు నుండి పూర్తిగా బయట పడే అవకాశాలున్నాయి.

ప్రజాశక్తి : వ్యాధి రావటానికి కారకాలు?

డాక్టర్ : జలుబు, శ్వాసకోస వైరల్ ఇన్‌ఫెక్షన్స్, దుమ్ము, ధూళి, పూల పుప్పొడి, పక్షి ఈకలు, బొద్దింకలు, చల్లని, వేడి గాలి, వాతావరణ మార్పులు, పొగత్రాగటం, పొగప్రదేశాలలో నివశించటం, పెంపుడు జంతువులు, బొచ్చుకుక్కలు, మానసిక ఒత్తిడులు, ఘాటైన వాసనలు, శరీరానికి సరిపడని వస్తువులను తినటం మొదలైన వాటితో పాటు కొన్ని సైకలాజికల్ సమస్యలు ఆస్తమాకు ప్రేరకాలుగా చెప్పవచ్చు. ఆస్తమా వ్యాధిగ్రస్తులు దేనికి ఎక్స్‌పోజ్ అయితే వ్యాధి ప్రభావం చూపుతుందో తెలుసుకుని అలాంటి వాటికి దూరంగా ఉండాలి.

ప్రజాశక్తి : ఆస్తమా లక్షణాలు?

డాక్టర్ : దగ్గు, గళ్ళ పడటం, నిద్రలో పిల్లి కూతలు, శ్వాసలో ఈలలు, శ్వాస తీసుకోలేక పోవటం, శ్వాస తీసుకొనుటలో వింత ధ్వనులు రావటం, ఛాతి బిగుసుకు పోవటం వంటి లక్షణాలు ఆస్తమా వ్యాధిగ్రస్తుల్లో కనపడతాయి. ఆస్తమా ఏ కాలంలోనైనా ప్రభావం చూపవచ్చు. సరైన చికిత్స తీసుకోకపోతే ఊపిరితిత్తుల సామర్థ్యం తగ్గి నిత్యం భాదపడాల్సి వస్తుంది.

ప్రజాశక్తి : ఎలాంటి నిర్ధారణా పరీక్షలు ఉన్నాయి?

డాక్టర్ : ఆస్తమాను లంగ్ పంక్షన్, పీక్ ఫ్లో మీటర్, ఎక్స్‌రే, తదితర రక్త పరీక్షల ద్వారా నిర్ధారణ చేయవచ్చు. లంగ్ పంక్షన్ పరీక్ష ద్వారా ఊపిరితిత్తుల సామర్థ్యం కనుగొనవచ్చు. ఊపిరితిత్తుల సామర్థ్యం పెంచుకునుటకు మందులు వాడాల్సి ఉంటుంది. పీక్ ఫ్లో మీటర్‌తో రోగి ఇంటి వద్దే ఉండి జబ్బు తీవ్రతను తెలుసుకోవచ్చు. ఎక్స్‌రే, రక్త పరీక్షల ద్వారా ఊపిరితిత్తులలోని ఇన్‌ఫెక్షన్, ఇసనోఫిలియా వంటివి తెలుసుకొనవచ్చు.

ప్రజాశక్తి : ఎలాంటి మందులు వాడాలి?

డాక్టర్ : ఆస్తమా అటాక్ వచ్చినప్పుడు సత్వరం తగ్గించే రిలీవర్స్ వాడడం ఉత్తమం. సాధారణంగా వచ్చే ఆస్తమాకు ప్రివెంటర్స్ దీర్ఘకాలంగా వాడాల్సి ఉంటుంది. ప్రివెంటర్స్ దీర్ఘకాలం వాడటం వల్ల ఆస్తమాను నియంత్రణలో ఉంచుకోవచ్చు. అయితే రిలీవర్స్ పూర్తిగా స్టెరాయిడ్స్ కావటంతో శరీరంలోని మిగిలిన అవయవాలపై ప్రభావం చూపుతాయి. అత్యవసరం అయినపుడు మాత్రమే రిలీవర్స్ వాడటం మంచిది.

డాక్టర్ రంగు సుధీంద్ర

ప్రజాశక్తి : సివియర్ ఆస్తమా అటాక్ వస్తే ఏం చేయాలి?

డాక్టర్ : ఎలాంటి మానసిక, శారీరక ఒత్తిడికి లోనుకాకుడదు. బిగుతు వస్తువులు ధరించకుండా ఉండటం మంచిది. రిలీవర్ మందు 3, 4 సార్లు పీల్చాలి. ప్రశాంతంగా ఉండాలి. నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలి.

గర్భసంచిలో గడ్డలపై అశ్రద్ధ వద్దు

వైఎస్ఆర్ హాస్పిటల్ గైనకాలజిస్టు డాక్టర్ పి.సుగుణ



మహిళల శరీరంలో అతి ముఖ్యమైన భాగం గర్భాశయం. మహిళ గర్భం ధరించిన తర్వాత పిండం పెరిగిపెద్దయ్యేది కూడా గర్భసంచిలోనే. జీవి పునరుత్పత్తికి ఎంతో కీలకమైనది ఇదే. ఎంతో ప్రాధాన్యత గల గర్భాశయానికి గడ్డల నుంచి ముప్పు కలుగుతోంది. గర్భాశయంలో పెరిగే గడ్డలు లేక కణతులను ఫైబ్రాయిడ్స్ అంటారు. ఇవి గర్భాశయ కుహరంపై ప్రభావాన్ని చూపడమే కాక దాన్ని శిథిలం చేస్తున్నాయి. ప్రపంచంలో కోట్లాది మందిని గర్భధారణకు దూరం చేయడంతో పాటు శారరీకంగా, మానసికంగా కుంగదీస్తున్నాయి. గర్భసంచిలో ఏర్పడే ఈ గడ్డలు (ఫైబ్రాయిడ్స్) ఏమిటి?.వాటిని ఎలా నిర్ధారించాలి? చికిత్సలేమిటి?

గర్భసంచిలో గడ్డలు ఎందుకు ఏర్పడతాయో ఇప్పటికీ కచ్చితంగా వైద్యశాస్త్రం స్పష్టం చేయలేకపోతోంది. కానీ దీనికి కొన్ని కారణాలను మాత్రం గుర్తించారు. కొంతవరకు జన్యుపరంగా ఇవి ఏర్పడే అవకాశముంది. ఈస్ట్రోజెన్ హార్మోను వీటిని ప్రభావితం చేస్తున్న విషయాన్ని మాత్రం పరిశోధనల్లో తెలుసుకున్నారు. ఫైబ్రాయిడ్స్ కొందరిలో వేగంగా మరికొందరిలో నెమ్మదిగా పెరుగుతున్నాయి. కొన్ని ఎప్పుడూ ఒకే పరిమాణంలో ఉండొచ్చు, కొన్ని వాటంతటవే కుంచించు కుపోవచ్చు. నెలసరి నిలిచిపోయిన తర్వాత సహజంగానే ఈస్ట్రోజెన్ ఉత్పత్తి తగ్గుతుంది కాబట్టి ఫైబ్రాయిడ్లు కూడా కొంత మందిలో చిన్నగా మారుతుంటాయి. కొన్నైతే రాళ్లలా గట్టిపడిపోతుంటాయి. ఇలా గర్భాశయ కండరాల్లో అసహజంగా ఏర్పడే సాధారణ కణుతుల వల్ల పదిహేను నుంచి ఇరవై శాతం మంది బాధపడుతున్నారు.

గర్భసంచిలో గడ్డల సమస్య పిల్లలు పుట్టే వయసులో (15-45 ఏళ్లలో) ఉన్న స్త్రీలలో ఎక్కువగా కనబడుతుంటుంది. వీటి వల్ల చాలా మంది మహిళలు గర్భధారణకు దూరమవుతున్నారు. సంతానం కలిగే వయస్సులో ఈ గడ్డలు ఎక్కువగా ఏర్పడుతున్నాయి. వీటిని చాలా మంది క్యాన్సర్ కణితులేమోనని భయపడిపోతుంటారు. నిజానికి గర్భసంచిలో తలెత్తే గడ్డల్లో ఫైబ్రాయిడ్ గడ్డలే అధికం. వీటికి క్యాన్సర్‌తో సంబంధమేమీ లేదు.

ఎక్కడ ఏర్పడతాయి?

ఈ గడ్డలు చిన్న బఠాణీ గింజంత పరిమాణం మొదలుకుని పెద్ద పుచ్చకాయంత పరిమాణం వరకూ పెరగొచ్చు. ఈ కణతులు గర్భసంచి గోడల కణాల నుంచే పుట్టుకొచ్చి, అక్కడే గడ్డల్లా ఏర్పడుతుంటాయి. ఇవి గర్భసంచి లోపల, మీద.. ఎక్కడైనా ఏర్పడొచ్చు. ఒకే సమయంలో ఒకటి కన్నా ఎక్కువ గడ్డలు కూడా ఉండొచ్చు. ఫైబ్రాయిడ్లు చిన్నగా ఉన్నప్పుడు పైకి ఎలాంటి లక్షణాలూ కనబడవు. అందువల్ల ఎంతోమందికి ఇవి ఉన్న సంగతే గుర్తించలేరు. డాక్టర్లు పొత్తికడుపును పరీక్షిస్తున్నప్పుడో, గర్భం ధరించినపుడు అల్ట్రాసౌండ్ పరీక్ష చేస్తున్నప్పుడో అనుకోకుండా బయటపడుతుంటాయి.

ఎందుకొస్తాయి?

శరీరంలో అవసరమైన హార్మోన్ల విడుదల ఒక క్రమంలో జరగాలి. అయితే హార్మోన్లలో ముఖ్యమైన ఈస్ట్రోజన్ అందరిలోనూ ఒకేలా విడుదల కాదు. కొంతమందిలో ఎక్కువగా విడుదలైతే, ఇంకొందరిలో తక్కువగా విడుదల వుతుంది. ఈ హెచ్చుతగ్గుల వల్ల గర్భాశయంలో కణతులు ఏర్పడతాయి. ఊబకాయం ఉన్న వారి లోనూ ఈ కణుతులు ఉంటాయి. సంతానం లేని మహిళల్లోనూ ఇవి ఎక్కువగా ఉంటాయి.

ఫైబ్రాయిడ్స్ రకాలు

గర్భాశయంలో ఏర్పడే ఫైబ్రాయిడ్స్ (కణతులు) ముఖ్యంగా మూడు రకాలు. గర్భాశయ లోపలి పొరకు ఆనుకుని ఉండేవి సబ్ ఎండోమెట్రియల్ ఫైబ్రాయిడ్స్. కండరాల్లో ఏర్పడే వాటిని ఇంట్రామస్క్యులర్ ఫైబ్రాయిడ్స్ గాను, కండరాలకు బయట ఉండే వాటిని ఎక్స్‌టర్నల్ ఫైబ్రాయిడ్స్‌గా వర్గీకరించారు.

డాక్టర్ సుగుణ

ఫైబ్రాయిడ్స్ క్యాన్సర్ కాదు

చాలామంది అపోహపడేటట్టు గర్భసంచిలో గడ్డలు క్యాన్సర్ గడ్డలు కావు. ఇవి అంత ప్రమాదకరమైనవి కావు. కానీ ఇవి పరిమాణం ఎక్కువై పక్కభాగాలను నొక్కుతుంటే రకరకాల బాధలు మొదలవుతాయి. ప్రధానంగా నెలసరి సమయంలో రుతుస్రావం ఎక్కువగా, ఎక్కువరోజులు అవుతుంది. నెలసరి కూడా త్వరత్వరగా వచ్చేస్తుంది. రుతుస్రావం ఎక్కువగా కావడం వల్ల రక్తహీనత తలెత్తొచ్చు. గడ్డలను తనికీ చేయించుకుని, అవసరమైతే వెంటనే చికిత్స చేయించుకోవడం చాలా అవసరం.

పెరుగుతున్న ఫ్యాటీ లివర్, హెపటైటిస్ రోగుల సంఖ్య



మన శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో కాలేయం ఒకటి. జీర్ణప్రక్రియలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఆహారం సరిగా జీర్ణ మయ్యేందుకు, పోషకాలు శరీరానికి అందించేందుకు, వ్యర్థాలు బయటకు పోయేందుకు కాలేయ పనితీరు చాలా ముఖ్యం. అయితే చెడు జీవనశైలి. ఆహారపు అలవాట్లు, వారసత్వం తదితర కారణాల వల్ల కాలేయం చిక్కుల్లో పడుతోంది. కొన్నిసార్లు కాలేయ మార్పిడికి దారి తీస్తుంది.

కాలేయం చుట్టూ కొవ్వు చేరడం వల్ల ఫ్యాటీలివర్ వస్తుంది. అధికంగా ఆల్కహా లు తీసుకోవడం, ఆహారపు అలవాట్ల కారణంగా వచ్చిన ఫ్యాటీలివర్‌ను త్వరగా గుర్తించి చికిత్స తీసుకోవాలి. నిర్లక్ష్యం చేస్తే కాలేయం మరింత దెబ్బతినే అవకాశం ఉంటుంది. మద్యం తాగకపోయినా ఫ్యాటీలివర్ సమస్యలు వస్తుంటే నాన్ ఆల్కహాల్ ఫ్యాటీలివర్ డిసీజ్ అంటారు. హెపటైటిస్-బి, సి మందులతో నయం చేసుకోవచ్చు

వీరిలో అక్యూట్ హెపటైటిస్ 48, ఆల్కహాల్ కేసులు 539, హెచ్‌బివి 121, హెచ్‌సివి 36. న్యాష్ 5. ఎఐహెచ్ 4. హెచ్‌సిసి 19, ఇతర సమస్యలతో 179 మంది చికిత్స కోసం వచ్చారు. అధిక శాతం మంది ఆల్కహాలు సేవించడం, ఆహారపు అలవా ట్లు, వంశపారంపర్యం, హెపటైటిస్-బి, సి వైరస్

డాక్టర్ రజనీష్ రెడ్డి

వంటి ఇన్ఫెక్షన్ల కారణంగా లివర్ దెబ్బతినడం వల్ల కాలేయ వ్యాధి లక్షణాలు ఉంటాయి.

మానవ శరీరంలోని అతి పెద్ద గ్రంథి కాలేయం. ఇది జీవక్రియ, రోగనిరోధక శక్తి, జీర్ణక్రియ ప్రక్రియల్లో చురుగ్గా వ్యవహరిస్తుంది. కాలేయం పూర్తిగా దెబ్బ తినే వరకు ఎలాంటి సంకేతాలు కనిపించవు. అలాగని అశ్రద్ధ చేస్తే కచ్చితంగా ముప్పు తెచ్చుకున్నట్లే. కాళ్లు, చీలమండలాల్లో వాపు, ఆకలిలేకపోవడం, వికారం, వాంతులు, జ్వరం, కామెర్లు, కడుపునొప్పి, మూత్రం

ఆల్కహాల్ సేవనంతో లివర్ సిరోసిస్
అందుబాటులో అత్యాధునిక పరీక్షలు, మందులు

రంగులో మార్పు, పొట్టచుట్టూ దురద, ఎరుపు చర్మం, మలంలో రక్తం తదితర లక్షణాలు కనిపిస్తే వైద్యులను కలిసి చికిత్సతీసుకోవాలి. రెండు అంతకంటే ఎక్కువ లక్షణాలు ఉంటే తక్షణ వైద్యసహాయం అవసరం.

మద్యం మానేస్తే కాలేయానికి మేలు

ఆల్కహాలు శరీరాన్ని విపరీతంగా డీహైడ్రేట్ చేస్తుంది. కాలేయం శరీరం నుంచి ఈ విషాన్ని తొలగించేందుకు కష్టపడుతుంది. ఆల్కహాలుకు బానిసైన వారు భవిష్యత్లో సిర్రోసిస్ సమస్యకు గురవుతారు. అలాగే హెపటైటిస్-బి, సి వంటి వైరల్ ఇన్ఫెక్షన్స్ కూడా ఈ కాలేయ సమస్యకు కారణం. 10 నుంచి 15 సంవత్సరాలకు పైగా ఈ ఇన్ఫెక్షన్‌తో సతమతమయ్యే వారిలో సిర్రోసిస్ సమస్య కనిపించవచ్చు. ఆరోగ్యకరమైన ఆహారం, మంచి జీవనశైలి, సరైన నిద్ర, మద్యపానం, దూమపానానికి దూరంగా ఉండటం ద్వారా కాలేయాన్ని కాపాడుకోవచ్చు.

కాలేయ వ్యాధులు రాకుండా ఉండాలంటే..

1. అతిగా మద్యం, మాంసం, కొవ్వు పదార్థాలు, వేపుళ్లు తీసుకోరాదు.
2. ఉప్పు, చక్కెర ఎక్కువ మోతాదులో తీసుకోకూడదు.
3 ప్రాసెస్ చేసిన పిండి. ధాన్యాలు తినకూడదు.

ఇలా చేయాలి..

1. పచ్చని ఆకుకూరలు లివర్‌ను శుభ్రంగా ఉంచు తాయి.
2. సల్ఫర్ ఎక్కువగా ఉండే వెల్లుల్లి, పసుపు కాలేయానికి మేలు చేస్తాయి.
3.గ్రీనీ, ఆపిల్ పండ్లు, ఆలివ్ ఆయిల్, వాల్ నట్స్, అవకాడోలు కాలేయాన్ని శుభ్రం చేస్తాయి.
4.విటమిన్-సి పదార్థాలు కాలేయం వద్ద కొవ్వును నియంత్రిస్తాయి.
5. నీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

-డాక్టర్ రజనీష్ రెడ్డి,
గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు, అనంతపురం

భారతదేశంలో వంధ్యత్వం - సవాళ్లు

భారతదేశంలో వంధ్యత్వం ఒక ముఖ్యమైన సమస్య, ఇది దేశవ్యాప్తంగా మిలియన్ల జంటలను ప్రభావితం చేస్తుంది. భారతదేశంలో వంధ్యత్వానికి సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, ఆరోగ్య సంబంధిత అంశాలతో సహా అనేక కారణాలు ఉన్నాయి. భారతదేశంలో వంధ్యత్వానికి సంబంధించిన కొన్ని ముఖ్య అంశాలు...

1. ప్రాబల్యం: భారతదేశంలో వంధ్యత్వ రేట్లు సంవత్సరాలుగా పెరుగుతున్నాయి. పునరుత్పత్తి వయస్సులో (15-49 సంవత్సరాలు) వివాహిత జంటలలో 10-15 శాతం మంది సంతానోత్పత్తి సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారని అంచనా.

2. సామాజిక, సాంస్కృతిక కారకాలు : భారతదేశంలో పిల్లలను కనడం, ముఖ్యంగా కుమారులు, ఇది సామాజిక నిరీక్షణగా, కుటుంబ జీవితంలో ముఖ్యమైన భాగంగా పరిగణించబడుతుంది. గర్భం దాల్చడం, బిడ్డ పుట్టడం అనే ఒత్తిడి వంధ్యత్వంతో వ్యవహరించే జంటలకు ఒత్తిడి, మానసిక భారానికి దారితీస్తుంది.

3. ఆలస్యమైన వివాహాలు, సంతానం : మారుతున్న సామాజిక నిబంధనలు, పట్టణీకరణ, పెరిగిన విద్యా, వృత్తి అవకాశాల ఫలితంగా అనేక జంటలు వివాహం, సంతానానికి ఆలస్యం అవుతున్నాయి. వయస్సు తగ్గిన సంతానోత్పత్తితో అది ముడిపడి ఉంటుంది. ఇది పేరెంట్ హుడ్ వంధ్యత్వ సమస్యలకు దోహదం చేస్తుంది.

4. పునరుత్పత్తి ఆరోగ్య అవగాహన: పురోగతి ఉన్నప్పటికీ, భారతదేశంలోని అనేక ప్రాంతాలలో సంతానలేమితో సహా పునరుత్పత్తి ఆరోగ్యం గురించి ఇప్పటికీ అవగాహన లేదు. ఇది ఆలస్యంగా రోగ నిర్ధారణ, చికిత్సకు దారి తీస్తుంది, ఎందుకంటే జంటలు ముందుగానే వైద్య సహాయం తీసుకోకపోవచ్చు.

5. ఆరోగ్య సంరక్షణకు ప్రాప్యత : నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలకు పరిమిత ప్రాప్యత, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, వంధ్యత్వ చికిత్సలు కోరుకునే జంటలకు సవాళ్లను కలిగిస్తుంది. వంధ్యత్వ చికిత్సలు తరచుగా ఖరీదైనవి, చాలా జంటలకు సులభంగా అందుబాటులో ఉండవు.

6. మగ కారకాల వంధ్యత్వం: మగ, ఆడ కారకాలు రెండూ వంధ్యత్వానికి దోహదపడుతుండగా, మగ కారకాల వంధ్యత్వం భారతదేశంలో గణనీయమైన ఆందోళన కలిగిస్తోంది. పేలవమైన స్పెర్మ్ నాణ్యత, తక్కువ స్పెర్మ్ కౌంట్, లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులు వంటి అంశాలు పురుషుల సంతానోత్పత్తిని ప్రభావితం చేస్తాయి.

7. పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్: పునరుత్పత్తి వయస్సు గల మహిళల్లో పిసిఓఎస్ అనేది ఒక సాధారణ ఎండోక్రైన్ రుగ్మత. ఇది స్త్రీ వంధ్యత్వానికి ప్రధాన కారణం. భారతదేశంలో పిసిఓఎస్ యొక్క ప్రాబల్యం సాపేక్షంగా ఎక్కువగా ఉంది. ఇది సక్రమంగా అండోత్సర్గము


డాక్టర్ బి. సింధూర

కలిగించడం లేదా అండోత్సర్గాన్ని పూర్తిగా నిరోధించడం ద్వారా సంతానోత్పత్తిని ప్రభావితం చేస్తుంది.

8. అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీస్ : ఇటీవలి సంవత్సరాలలో, భారతదేశంలో ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ వాడకం పెరిగింది. అయితే ఈ చికిత్సల లభ్యత మరియు ప్రాప్యత దేశంలోని వివిధ ప్రాంతాలలో మారుతూ ఉంటుంది. ఇది అనేక జంటలకు ఖర్చు పరిమితం చేసే అంశం. భారతదేశంలో సంతానలేమి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. వంధ్యత్వంతో పోరాడుతున్న జంటలకు మెరుగైన మద్దతు, చికిత్స ఎంపికలను అందించడానికి ప్రభుత్వ కార్యక్రమాలు, అవగాహన ప్రచారాలు, ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలలో మెరుగుదలలు అమలు చేయబడుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ, అవగాహన పెంచడం, కళంకం తగ్గించడం, అందరికీ అందుబాటులో ఉండే వంధ్యత్వానికి సంబంధించిన చికిత్సల విషయంలో ఇంకా పురోగతి సాధించాల్సి ఉంది.

డాక్టర్ బి. సింధూర
ఎంబిబిఎస్, ఎంఎస్, ఒబిజి
ఎవిఎన్ఐ వంధత్వ కేంద్రం,
కెపిహెచ్‌బి, హైదరాబాదు
సెల్ నెంబర్ : 7396888060

ఆడవారిలో గుండె జబ్బులు..

డా॥ యం. వంశీకృష్ణ
M.D., D.M. (Cardiology)
కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్
రిథి హార్ట్‌కేర్ సెంటర్

హార్ట్ అటాక్ ముప్పు ఎక్కువ మగవారికే ఉంటుందన్న మాట నిజమేకానీ ఈ ముప్పు మహిళలకు కూడా తక్కువేమీలేదు. ఏటా ఎక్కువ శాతం మహిళలు గుండె జబ్బుల వల్లే అకస్మాత్తుగా చనిపోతున్నారు. బాల్యంలో పోషకాహారం తీసుకోకపోవటం, చిన్న వయస్సులోనే అనారోగ్యకరమైన అలవాట్లు, ఉంటే పెద్దయిన తరువాత గుండెకు ముప్పు తప్పదంటున్నారు సెంటర్ ఫర్ డిసీస్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ వైద్యులు.

65 ఏళ్ల కన్నా తక్కువ వయస్సు గల మహిళల్లో దాదాపు 30 శాతం కన్నా ఎక్కువ మంది గుండెజబ్బుల బారిన పడుతున్నారు. ఇది పట్టణ ప్రాంతాల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ కనిపిస్తుంది. పశ్చిమ దేశాల్లో కన్నా మనదేశంలోనే గుండె జబ్బులు 10 నుంచి 15 శాతం ఎక్కువ. ఇది ఆందోళన కలిగించే విషయమే. అంతేకాదు పునరుత్పత్తి వయస్సులోనున్న మహిళలకు గుండె జబ్బుల ముప్పు ఉంది. ఇవన్నీ ఇలావుండగా భవిష్యత్తు మరింత భయంకరంగా ఉండనుందని అంటున్నారు. విశ్లేషకులు 10 నుంచి 12 శాతం మంది పట్టణ ప్రజలు 4 శాతం మంది గ్రామీణ ప్రజలు గుండె జబ్బుకు గురి కానున్నారు. గుండె జబ్బుల విషయంలో అమెరికా జాతీయ సగటు కన్నా మన సంఖ్య రెట్టింపు. దీని ప్రకారం లెక్క చూస్తే గుండె జబ్బులు మహిళల పాలిట యమపాశాలవుతున్నాయి. క్యాన్సర్, ట్యూబర్ క్యూలోసిస్, ఎయిడ్స్, మలేరియా వల్ల చనిపోయే మహళలతో పోలిస్తే డయాబెటిస్ వున్న మహళలే ఎక్కువ గుండె జబ్బుల బారిన పడుతున్నారు. పొగతాగే వారికి, హెచ్ స్థాయిలో కొలెస్ట్రాల్ వున్న వారికి, పోషకాహారం తీసుకోని వారికి హెచ్ స్థాయిలో రక్తపోటు, స్థూలకాయం, డయాబెటిస్ వున్న వారికి ఎక్కువ శాతం గుండె జబ్బులు వచ్చే అవకాశాలు ఆన్నాయి. హార్మోన్ మార్పిడి చేయించుకొన్న వారు, గర్భనిరోధక మందులు వాడే మహిళలు గుండె జబ్బుల ముప్పులో ముందుంటారు. కుటుంబ చరిత్రలో అంతకు ముందు దగ్గరి వారికి గుండె జబ్బులు వచ్చివుంటే రిస్కులో వున్నట్లే. కొన్ని అధ్యయనాల ప్రకారం 55 ఏళ్ల వయసు లోపలే రక్త సంబంధీకులకు గుండె జబ్బులు వచ్చిన వారికి అలాంటి కుటుంబ చరిత్ర లేని వారికన్నా 5, 10 రెట్లు ఎక్కువ రిస్క్ ఉంటుంది. డయాబెటిస్ వుంటే ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా షుగర్ లెవల్స్ పరిశీలించుకుంటూ ఉండాలి.

గుండె జబ్బులను అరికట్టే సులువైన మార్గాలు

ముందు జాగ్రత్త వల్ల యువతుల గుండె జబ్బుల నుంచి రక్షించు కోవచ్చంటున్నారు వైద్యులు. చేపలు, పీచు పదార్థాలను ఎక్కువగా ఆహారంగా తీసుకుంటే గుండె జబ్బుల బారిన పడకుండా తప్పుకోవచ్చు. ఒత్తిడి లేని జీవనశైలి, పోషకాహారం, ఎక్కువ ప్రోటీన్లు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల గుండెకు మంచిది. జంక్‌ఫుడ్ తినే అలవాటు ఉంటే తగ్గించుకోవాలి. శారీక వ్యాయామం చేయటం చాలా అవసరం. కార్బొహైడ్రేట్లు ఉండే ఆహారం ఎక్కువగా తీసుకుంటే గుండె జబ్బుల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. తెల్లబ్రెడ్డు, ఫ్రెంచ్‌ప్రెస్ వంటి ఆహార పదార్థాల్లో ఎక్కువ కార్బొహైడ్రేట్లు ఉంటాయి. కాల్‌ఫ్లెక్స్, షుగర్, ఫ్రెంచ్ ఫ్రైజ్‌లో గ్లైసమిక్ ఉంటుంది. ఎవరైతే అధిక మోతాదుల్లో గ్లైజమిక్ తీసుకుంటారో వారి భుజపు సిరల్లో వాపు వస్తుంటుంది. గుండెకు కూడా దానివల్ల ప్రమాదం రావచ్చు. పొగతాగే అలవాటు ఉంటే వెంటనే మానుకోవాలి. గుండె జబ్బులకు మొదటి కారణం దూమపానం. అమెరికా హార్ట్ అసోసియేషన్ వారు దూమపానాన్ని అత్యంత ప్రమాదకరంగా పేర్కొన్నారు.

నిరంతర శ్రామికుడు.. ప్రజా వైద్యుడు

సేవా మార్గమే లక్ష్యం.. వయసు మీరినా చెరగని సంకల్పం.. ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ బోనాల అక్బర్

చిన్ననాటి నుంచి అనేక కష్టాలను చవి చూశారు. కడుపు నింపుకోవడం నుంచి ఆదరణ లేని పరిస్థితులు, పేదరికాన్ని అతిదగ్గర నుంచి చూశారు. ఎన్నో కష్టాలు, ఒడిదుడుకులను చూసిన ఆయనలో కసి పెరిగింది. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సంకల్పించాడు. అందుకోసం చిన్ననాటి నాటి నుంచే తపించాడు. మొక్కవోని దీక్షతో అభివృద్ధి వైపు పయనం సాగించి, అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. ఆప్యాయత, ఆదరణ, మమకారం, సాయం కోసం చాచిన చేయికి తనవంతు సాయం అందించటం ఆయన ప్రత్యేకత. అందరివాడిగా మారి అందరి చేత శభాష్ అనిపించుకుంటున్న ఆయనోవరో కాదు అనంతపురానికి చెందిన ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ బోనాల అక్బర్ సాహెబ్. సమాజంలో అత్యంత గౌరవ ప్రదమైన వైద్యవృత్తిలో విజయం సాధించడంతోపాటు తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్నారు. ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆయన ప్రస్థానం, వైద్యరంగంలో అందిస్తున్న సేవల గురించి ఆయన మాటల్లోనే..

అక్బర్ సాహెబ్ అతితక్కువ ఖర్చుతో మేలైన వైద్యాన్ని ప్రజలకు అందించే సంకల్పంతో ముందుకెళు న్నారు. వందలాది యువ వైద్యులకు వైద్యరంగంలో శిక్షణ ఇవ్వడమేగాక తోటి వైద్యులకు ప్రేరణ కలిగించే మార్గదర్శిగా నిలిచారు. 8 పదుల వయసులోనూ యువకుడిలా ఉత్సాహంతో అన్నిరంగాల్లో దూసుకుపోతున్నారు. తనకల్లు మండలం గందోడవారిపల్లిలో జన్మించిన డాక్టర్ అక్బర్

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంతో డాక్టర్ అక్బర్

విద్యార్థి దశలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాడు. రాజమండ్రి, కడప, నాగార్జునసాగర్ తదితర ప్రాంతాలతో పాటు విదేశాల్లో పనిచేసిన అనుభవం ఆయనది. ఆరేళ్లపాటు సౌదీలో ప్రభుత్వ ఉద్యోగంలో కూడా పనిచేశారు. ఏడేళ్ల పాటు నాగార్జున సాగర్‌లోని కమలానెహ్రూ వైద్యశాలలో సూప రింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. సొంత జిల్లాలో ప్రజాసేవే లక్ష్యంగా ఆసుపత్రిని నెలకొల్పారు. అప్పటి నుంచి నేటి వరకూ 850 క్యాంపుల ద్వారా సుమారుగా లక్ష మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు చేశారు. అంతేగాకుండా ప్రతి శని, ఆదివారం జిల్లా కేంద్రంలో ఉచిత క్యాంపులు నిర్వహిస్తూ ప్రజాసేవకుడిగా పేరుపొందారు. ఊపిరి ఉన్నంత వరకు సేవ చేయడంలోనే తనకు ఆత్మసంతృప్తి ఉందని అక్బర్‌సాబ్ అంటున్నారు. కటిక పేదరికంలో పుట్టిన ఆయన కసితో పట్టుదలగా చదివి గమ్యం చేరాడు. పదిమందికి సేవచేసే వైద్య వృత్తిలో స్థిరపడ్డాడు. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా లక్ష మందికి కంటి శస్త్రచికిత్సలు చేశారు. సుమారుగా 700 మంది అంధులకు చూపును ప్రసాదించాడు. అయనకు జిల్లాలోనే కాదు దేశం, రాష్ట్రంస్థాయిలో గుర్తింపు ఉంది. ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి ఎన్నో సత్కారాలు అందజేసింది. జిల్లాలో ఎక్కడ సమావేశం జరిగిన ఆయన స్వరం వినిపిస్తుంది. ఆ సభలో ఆయన చెప్పే మాటలు ప్రజలను ఆలోచింపజేసేవిగా ఉంటాయి.

డాక్టర్ బోనాల అక్బర్‌ను సన్మానిస్తున్న సినీ ప్రముఖులు తదితరులు

అక్బర్ ప్రస్థానం...

డాక్టర్ బి.అక్బర్‌సాహెబ్ 4-3-1939లో అనంతపురం జిల్లా గందోడివారిపల్లి గ్రామంలో జన్మించారు. కదిరి తాలూకాలో ప్రాథమిక విద్యను, అనంతపురంలో ఉన్నత విద్యను, గుంటూరులో వైద్యవిద్యను పూర్తి చేశారు. కంటి శస్త్రచికిత్స విద్యను హైదరబాద్‌లోని సరోజినీదేవి కంటి ఆసుపత్రిలో ప్రముఖ కంటి వైద్యులు, పద్మభూషన్ ప్రొఫెసర్ శివారెడ్డి వద్ద అభ్యసించారు. ఈయన 45 సంవత్సరాలపాటు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్యులుగా పనిచేశారు. నాగార్జునసాగర్ కమలానెహ్రూ ఆసుపత్రిలో సూపరింటెండెంట్‌గా ఏడు సంవత్సరాలు పని చేసి, పదవీ విరమణ చేశారు. విదేశాల్లో సైతం ఐదేళ్లపాటు వైద్యసేవలు అందించారు. ప్రభుత్వ ఉద్యోగ విరమణ తర్వాత అనతపురం జిల్లా కేంద్రంలో 25 సంవత్సరాల క్రితం కంటి చికిత్స నిమిత్తం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని స్థాపించారు. ఈ ఆసుపత్రిని అప్పటి ముఖ్యమంత్రి భవనం వెంకట్రామిరెడ్డి, లేజర్ సెంటర్‌ను మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. హైదరాబాద్‌లోని గ్లోబల్ లాసిక్ సెంటర్‌ను పనబాకలక్ష్మి, గ్లోబల్ కంటి ఆసుపత్రిని పురంధేశ్వరి ప్రారంభించారు. అంతర్జాతీయ రోటరీ సంస్థలో పోలియో, టిబి, అంధత్వ నివారణ, నిరక్షరాస్యత నిర్మూలనకు 40 సంవత్సరాలుగా సేవలు అందించారు. ఈ సేవలకు గుర్తింపుగా అంతర్జాతీయ రోటరీ సంస్థ అత్యున్నత అవార్డు 'సర్వీస్ అబౌవ్‌సెల్ఫ్'ను ప్రదానం చేసింది. అంతేకాగ అనేక సంస్థల నుంచి గుర్తింపు లభించింది. అంధత్వ నివారణలో భాగంగా అనంతపురంలో కంటి బ్యాంకును స్థాపించారు. దాదాపు 300 మంది చనిపోయిన వారి నుంచి 600 కార్నియాలను సేకరించి, అంధులైన వారికి అమర్చుటకు వీటిని హైదరాబాద్‌లోని ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రికి, డాక్టర్ అక్బర్ కంటి ఆసుపత్రికి పంపారు. ఆయన సామాజిక సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన్ను మక్కా, మదీనాకు పంపి అక్కడ కంటి జబ్బు ఉన్న యాత్రికులకు తగిన సలహాలు, సూచనలు ఇప్పించారు. ఈయన అనేక సంస్థల్లో జీవిత కాల సభ్యత్వం కలిగి ఉన్నారు. అనేక కళాశాలల ప్రణాళిక, అభివృద్ధి మండళ్లకు సలహాదారులుగా ఉన్నారు. రోటరీ ఇంగ్లీషు మీడియం ఆర్ట్స్ కాలేజీ మెన్స్ సలహాదారులుగా, స్కూల్ ప్రెసిడెంట్‌గా, ఓపెన్ ఎయిర్ జైల్ సలహాదారులుగా ఉన్నారు. స్వయంగా రక్తదానం చేయుట, కళ్లు దానం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికి 200 మంది మరణించిన అనంతరం వారి కళ్లను సేకరించారు. సంపాదన ధ్యేయం కాదని, సేవమార్గమే జీవితానికి గుర్తింపునిస్తుందని భావించి ముందుకు ఉసాగుతున్న అక్బర్‌సాహెబ్ లాంటి వైద్యులు మరింత కాలం తన సేవలను అందించాలని కోరుకుందాం.

-రవిచంద్ర,అనంతపురం

మారుతున్న అలవాట్లే కిడ్నీలో రాళ్లకు కారణం..

డాక్టర్ జి.చంద్రమోహన్,
కన్సల్టెంట్ యూరాలజిస్ట్ అండ్ ఆండ్రాలజిస్ట్,
శ్రేయ హాస్పిటల్, అనంతపురం.

ప్రజాశక్తి-అనంతపురం

మారుతున్న ఆహారపు అలవాట్లు, వేడి వాతావరణ పరిస్థితుల వల్ల ఈ మధ్యకాలం చాలా తరుచుగా కిడ్నీలో రాళ్లు అనేవి చూస్తున్నాం. స్త్రీ, పురుషులు, చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరిలో కిడ్నీలో రాళ్లు తాయారవుతున్నాయి. చిన్నగా ఉన్నప్పుడు ఈ రాళ్ల వల్ల పెద్ద సమస్య లేకపోయినా.. ఒకసారి పెద్దవైతే విపరీతమైన నొప్పి, వాంతులు, జ్వరం, మూత్రంలో మంట, రక్తం కారటం, చివరగా కిడ్నీ ఫెయిల్యూర్‌కి కూడా దారి తీయవచ్చు. కాబట్టి మూత్ర వ్యవస్థలో రాళ్లు ఎక్కడ ఉన్నా వాటికీ సరైన చికిత్స చేయించడం చాలా అవసరం. చిన్న చిన్న రాళ్లు, మందులతో కరిగించగలిగిన పెద్ద వాటికీ ఆపరేషన్ అవసరం అవుతుంది. ఒకప్పుడు కిడ్నీలో రాళ్లకు ఆపరేషన్ అంటి పొట్ట నుంచి వీపు వరకూ పెద్దగా కోత పెట్టి రాళ్లు తీసేవారు. దానివల్ల గాయం పెద్దగా ఉండి కోలుకోవడానికి చాల రోజులు పట్టేది. నేడు శస్త్రచికిత్సలో సాధారణంగా చిన్న లేదా ఎలాంటి కోతలు లేకుండా తక్కువ నొప్పి, తక్కువ ఆపరేషన్ టైమ్‌లో చేయడానికి అవకాశం ఉంది. ప్రధానంగా ఈ నాలుగు రకాల నాన్-ఇన్వాసివ్ విధానాలు, శస్త్రచికిత్సలు ఉన్నాయి. ఇవి రాయి సైజు, మూత్ర వ్యవస్థలో ఉన్న చోటును బట్టి, పేషెంట్ శారీరిక స్థాయిని బట్టి అందుబాటులోఉన్న ఎక్విప్మెంట్‌ని బట్టి నిర్ణయింపబడతాయి. క్లుప్తంగా వీటిని ఎండోస్కోపిక్, లాపరోస్కోపిక్ ఆపరేషన్స్ అని అంటారు. వీటిలో ఎండోస్కోపిక్ సర్జరీ చాల ఎక్కువగా జరుగుతాయి.

జాగ్రత్తలు వహించకుంటే ప్రమాదమే..



మూత్రనాళం ద్వారా సన్నటి కెమెరా పంపించి రాళ్లను పొడిచేసి తీసివేస్తారు. ఇలాంటి ఆపరేషన్‌లు చేయడానికి లేజర్ శక్తి చాలా ఉపయోగపడుతుంది. మోడరన్ మెడిసిన్‌లో లేజర్‌లు చాలా విరివిగా విజయవంతంగా ఉపయోగిస్తున్నారు. ఉదా హరణకు కంటి జబ్బులకు వాడే Nd Yag Laser, చర్మవ్యాధులకు వాడే d¾ CO2 laser చాలా సమర్థవంతంగా పనిచేస్తున్నాయి అలాగే కిడ్నీలో కూడా Holmium laser, iode laser eT]jáTT thullium lasers లేజర్లు వాడతారు ఈ lasers సహాయంతో కిడ్నీలో రాళ్లకు మరియు క్యాన్సర్లకు కూడా ఆపరేషన్ చేయవచ్చు. ముఖ్యంగా కిడ్నీలో రాళ్ళకి ఈ ఈ లేజర్స్ తో ఆపరేషన్ చేయడం అనేది చాలా ఉపయుక్తంగా ఉంది. కిడ్నీలో రాళ్లెం చేసేది లేజర్ ఆపరేషన్లను ఆర్ ఐ ఆర్ ఎస్ అంటారు. ఈ విధానంలో ప్రసన్నటి కెమెరా ని కిడ్నీలోకి పంపించి కిడ్నీలో ఉన్న రాయిని ఒక పెద్ద మానిటర్ లో రాయిని చూస్తూ సన్నటి వైరు లాంటి లేజర్ ఫైబర్‌ను పంపించి లేజర్ను ఫైర్ చేసి రాయిని డస్టింగ్ చేసి పొడి చేస్తారు కొంత పెద్దగా ఉన్న ముక్కలని ఇండస్కోపి బాస్కెట్ ద్వారా బయటకు తీయవచ్చు.

ఈ విధానంలో చాలా ఉపయోగాలు ఉన్నాయి. శరీరం మీద కుట్టు కోత లేదు కాబట్టి నొప్పి చాలా తక్కువగా ఉంటుంది. రక్తస్రావం కూడా చాలా తక్కువ ఆపరేషన్ చేసిన 24 గంటల్లోనే డిశ్చార్జి అయ్యి ఇంటికి వెళ్లిపోవచ్చు. త్వరగా తమ తమ పనులను చేసుకొనవచ్చును. కిడ్నీలో ఉన్న స్టోన్‌లు ఎంత గట్టిగా ఉన్నా ఏ మూలనున్న లేజర్ లేజర్ ఎనర్జీ ద్వారా పొడి చేయవచ్చు. తరచుగా కిడ్నీలో స్టోన్స్ తయారయ్యే వాళ్లకు ఈ ఆపరేషన్ మళ్లీ మళ్లీ చేసినా కూడా ఎటువంటి గాయం ఉండదు. లేజర్ ద్వారా కిడ్నీలో రాళ్ళకు చేసే ఈ చికిత్స ద్వారా సక్సెస్ రేట్ 96 శాతం దాకా ఉంది కావున లేజర్ ద్వారా కిడ్నీలో రాళ్లకు వచ్చి ఇప్పిస్తా ప్రతి ఒక్కరికి సిఫార్సు చేయవచ్చు. అయితే ఈ లేజర్ చికిత్స అనేది కొంత ఖరీదైనది చిన్న చిన్న పట్టణాల్లో ఇంకా అందుబాటులోకి రాలేదు. ఇంకా స్టోన్ సైజు చాలా పెద్దగా ఉన్నప్పుడు ఉదాహరణకి రెండు సెంటీమీటర్ల కంటే పెద్దగా ఉన్నప్పుడు ఈ లేజర్ ఆపరేషన్లు రెండు స్టేజులుగా చేయవలసి ఉంటుంది మరియు లేజర్ ఆపరేషన్ సమయం చాలా ఎక్కువ అయినప్పుడు రక్తంలోకి బ్యాక్టీరియా చేరి యూరోసెప్సిస్ వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ ఆపరేషన్ చేసే ముందే యూరిన్లో ఇన్ఫెక్షన్ ఉంటే దానికి తగిన పరీక్షలు చేసి యాంటీబయోటిక్స్ వాడాల్సి ఉంటుంది. ఇలాంటి చిన్న, చిన్న సమస్యలు అధిగమించి లేజర్‌తో కిడ్నీ స్టోన్స్ కి సర్జరీ చేస్తే పేషంట్లను కిడ్నీలో రాళ్ల నుంచి పూర్తిగా విముక్తులను చేయవచ్చు. త్వరగా కోలుకుని వారి వారి పనులను నిరభ్యంతరంగా చేసుకొనవచ్చు. భవిష్యత్తులో రోబోట్ సాయంతో కూడా ఈ లేజర్ సర్జరీలు చేయడానికి పరిశోధనలు జరుగుతున్నాయి. అప్పుడు మరింత కచ్చితత్వంతో ఏచిన్న పొరపాటు లేకుండా కిడ్నీలో స్టోన్స్ కి లేజర్ ఆపరేషన్లు చేయవచ్చు. ప్రస్తుతం కిడ్నీలో రాళ్లకు లేజర్ చికిత్స (RIRS) ఇప్పుడు మన అనంతపురం పట్టణంలో కూడా అందుబాటులో ఉన్నది. వీటి గురించి మరింత సమాచారం కోసం మీకు దగ్గరలో ఉన్న యూరాలజిస్ట్ వద్ద మీ సందేహాలను తీర్చుకొనవచ్చును.

సీజనల్ వ్యాధులపై అశ్రద్ధ తగదు..

చిన్న పిల్లల వైద్యులు
డా.ఎస్.మౌలాలి బాషా

ప్రజాశక్తి-అనంతపురం

వర్షాకాలం మండుతున్న వేడి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. జల్లులతో ప్రకృతిని పునరుజ్జీవింపజేస్తుంది. అయినప్పటికీ ఇది వివిధ సవాళ్లను కూడా తీసుకొస్తుంది. ముఖ్యంగా ఈ సమయంలో అంటువ్యాధులు ఎక్కువ వ్యాపిస్తాయి. అదికూడా చిన్న పిల్లలకు మరీ ఎక్కువ పెరిగిన తేమ, నిలిచిపోయిన నీరు, పేలవమైన పారిశుధ్యం బాక్టీరియా, వైరస్‌లు మరియు ఇతర వ్యాధికారక కారకాలకు అనువైన సంతానోత్పత్తి స్థలాన్ని సృష్టిస్తాయి. ఈ కథనంలో పిల్లలను ప్రభావితం చేసే సాధారణ వర్షాకాలం వ్యాధులను వివరిస్తాం. అంతేగాకుండా సమర్థవంతమైన నివారణ చర్యలపై కూడా చర్చిద్దాం..

డెంగీ జ్వరం..

